Email : telanganaveenaoffcial@gmail.com
Title Code : 12280

# తెలంగాణ వీణ

నిజం నిగ్గు తేలుద్దాం..

epaper.telanganaveena.com

సంపుటి :1 | సంచిక: 353 | హైదరాబాద్ | శనివారం | 07 -09 - 2024 | పేజీలు: 8 | రూ.3/-

పాఠకులకు, ప్రకటనకర్తలకు, ఏజెంట్లకు వినాయక చవితి శుభాకాంక్షలు పండుగ సందర్భంగా శనివారం మా కార్యాలయానికి సెలవు, ఆదివారం సంచిక వెలువడదు. పునర్దర్శనం సోమవారం



- విపత్తు నిర్వహణ నిధి నుంచి రూ.3,448 కోట్ల సాయం
- సుమారు 5,438 కోట్ల నష్టం జరిగినట్టు సిఎం రేవంత్ వెల్లడి

# వరదలతో దెబ్బతిన్న రాష్ట్రాలకు కేంద్రం చేయూత

**తెలంగాణ వీణ/హైదరాబాద్, సెప్టెంబర్ 06:** ఇటీవల కురిసిన భారీ వర్షాలతో అతలాకుతలం అయిన తెలుగు రాష్ట్రాలు ఆంధ్రప్రదేశ్, తెలంగాణలకు కేంద్ర ప్రభుత్వం భారీ సాయం ప్రకటించింది. విపత్తు నిర్వహణ నిధి నుంచి రూ.3,448 కోట్లను కేంద్రం కేటాయించింది. తక్షణ సహాయం అందించడానికి ప్రక్రియ జరుగుతోందని, ఈ నిధుల్లో కేంద్రం వాటా కూడా ఉందని కేంద్ర వ్యవసాయ శాఖా మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ ప్రకటించారు. రెండు రాష్ట్రాల్లో సంభవించిన వరదల సహాయ కార్యక్రమాలకు నిధులు విడుదల చేయనున్నట్లు ఆయన తెలిపారు. కేంద్ర మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ ఇవాళ శుక్రవారం తెలంగాణలోని వరద ప్రభావిత ప్రాంతాలను పరిశీలించారు. సామాన్య ప్రజలు, రైతులతో సమావేశమై సమస్యలపై చర్చించారు. అంతకు ముందు ఆయన ఆంధ్రప్రదేశ్‌లో కూడా పర్యటించారు. చంద్రబాబు నాయుడు నాయకత్వంలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తి సమర్థతతో పని చేస్తోందని ఆయన వ్యాఖ్యానించారు. కేంద్ర ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్‌కి పూర్తి మద్దతు ఇస్తుందని ప్రకటనలో శివరాజ్ సింగ్ చౌహాన్ స్పష్టం చేశారు. రాష్ట్రంలో వరద నష్టం తీవ్రంగా ఉందని, తక్షణ సాయంతో పాటు శాశ్వత పునరుద్ధరణ పనులకు తగిన నిధులు కేటాయించాలని కేంద్ర వ్యవసాయశాఖ మంత్రి శివ్‌రాజ్‌సింగ్ చౌహాన్‌ను ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కోరారు. రాష్ట్రంలో వరదల వల్ల సుమారు 5,438 కోట్ల నష్టం జరిగినట్టు ప్రాథమికంగా అంచాన వేసినట్టు

వివరాలు 2లో

## టిపిసిసి చీఫ్‌గా మహేష్ కుమార్ గౌడ్..



**తెలంగాణ వీణ/హైదరాబాద్, సెప్టెంబర్ 06:** తెలంగాణ కొత్త పిసిసి చీఫ్ గా మహేష్ కుమార్ గౌడ్ నియమితులయ్యారు.. ఈ మేరకు ఏఐసిసి ప్రధాన కార్యదర్శి కె సి వేణుగోపాల్ ఒక ప్రకటన విడుదల చేశారు.. ఇప్పటి వరకూ ఈ పదవిలో ఉన్న రేవంత్ ముఖ్యమంత్రి కావడం, అలాగే అతని పదవీకాలం ముగియడంతో కొత్తబాస్ ను నియమించాల్సిన పరిస్థితి ఏర్పడింది. దీంతో కాంగ్రెస్ అధిష్టానం రేవంత్ తో సహ ఇతర ముఖ్య నేతలతో చర్చలు జరిపి మహేష్ కుమార్ పేరును ఖరారు చేసింది.

## ఆర్టికల్-370 ముగిసిన అధ్యాయం: అమిత్ షా




**తెలంగాణ వీణ/హైదరాబాద్, సెప్టెంబర్ 06:** ఆర్టికల్-370 అనేది ముగిసిన అధ్యాయమని కేంద్ర హెూం మంత్రి అమిత్ షా కశ్మీర్ పర్యటనలో స్పష్టం చేశారు. దాన్ని తిరిగి తీసుకురావడం జరగదని తేల్చిచెప్పారు. 370వ అధికరణను తిరిగి తీసుకొస్తామని నేషనల్ కాన్ఫరెన్స్ పార్టీ మేనిఫెస్టోలో ప్రకటించడంతో షా వ్యాఖ్యలు ఆసక్తికరంగా మారాయి. కాగా.. జమ్మూకశ్మీర్లో 2014 తర్వాత తొలిసారిగా ఈ నెలలో ఎన్నికలు జరగనున్నాయి. వచ్చే నెల 8న ఫలితాలు వెల్లడవుతాయి.

## తెలంగాణ ఉద్యమ కెరటం 'జిట్టా'..

# మృత్యువుతో పోరాడి తుది శ్వాస



**తెలంగాణ వీణ/భువనగిరి, సెప్టెంబర్ 06 :** బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు, తెలంగాణ ఉద్యమకారుడు జిట్టా బాలకృష్ణారెడ్డి కన్నుమూశారు. బ్రెయిన్ ఇన్‌ఫెక్షన్‌తో బాధపడుతున్న ఆయన గత కొంతకాలంగా సికింద్రాబాద్ యశోద దవాఖానలో చికిత్స పొందుతున్నారు. పరిస్థితి విషమించడంతో శుక్రవారం ఉదయం తుదిశ్వాస విడిచారు. దీంతో ఆయన భౌతికకాయాన్ని కుటుంబ సభ్యులు భువనగిరికి తరలించారు. సాయంత్రం 4 గంటలకు పట్టణ శివార్లలోని మగ్గంపల్లి రోడ్డులో ఉన్న తమ ఫామ్‌హౌస్‌లో అంతక్రియలు నిర్వహిస్తామని వెల్లడించారు.తెలంగాణ ఉద్యమకారుడిగా జిట్టా బాలకృష్ణారెడ్డికి గుర్తింపు ఉంది. బీఆర్ఎస్ ఆవిర్భావం తర్వాత జిట్టా పార్టీ అనుబంధ యువజన సంఘానికి రాష్ట్ర అధ్యక్షుడిగా పనిచేశారు. కానీ, 2009 అసెంబ్లీ ఎన్నికల సమయంలో టికెట్ దక్కకపోవడంతో పార్టీ నుంచి బయటకు వచ్చిన ఆయన ఇండిపెండెంటుగా పోటీ చేసి ఓడిపోయారు. 2014, 2018 ఎన్నికల్లో పోటీ చేసిన ఆయన ఓటమి చవిచూశారు. 2009లో నాటి సీఎం వైఎస్ రాజశేఖర్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ కండువా కప్పుకున్నారు. వైఎస్సార్ హఠాన్మరణం తర్వాత కాంగ్రెస్ నుంచి బయటకు వచ్చి.. వైసీపీలో చేరారు. అయితే లోక్‌సభలో వైఎస్ జగన్ తెలంగాణ వ్యతిరేక విధానాన్ని తీసుకోవడంతో అక్కడి నుంచి కూడా బయటపడి సొంతంగా యువ తెలంగాణ పార్టీని నెలకొల్పి కార్యక్రమాలు చేపట్టారు. అనంతరం నల్లగొండ-వరంగల్-ఖమ్మం పట్టభద్రుల నియోజకవర్గానికి జరిగిన ఎమ్మెల్సీ ఎన్నికల్లో తమ పార్టీ తరపున పాల్గొన్నారు. తీరా పార్టీని ఢిల్లీలో బీజేపీ పెద్దల సమక్షంలో బీజేపీలో విలీనం చేశారు. రాష్ట్రంలో అధ్యక్షుని మార్పు జరిగాక జిట్టాను బీజేపీ నుంచి సస్పెండ్ చేశారు. భువనగిరి ఎంపీ కోమటిరెడ్డి వెంకటరెడ్డి సమక్షంలో కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్నారు. అయితే నెల రోజులు కూడా గడువక ముందే గతేడాది అక్టోబర్ 20న బీఆర్ఎస్‌లో చేరారు. దీంతో 14 ఏండ్ల తర్వాత మళ్లీ సొంత గూటికి చేరుకున్నారు. ఇంతలోనే అనారోగ్యం బారినపడిన ఆయన హఠాన్మరణం చెందారు.



## ఎర్రవెల్లి ఫామ్‌హౌజ్‌లో

# కేసీఆర్ చండీ యాగం

**తెలంగాణ వీణ/సిద్దిపేటజిల్లా, సెప్టెంబర్ 06 :** గజ్వేల్ ఎర్రవల్లిలోని వ్యవసాయ క్షేత్రంలో బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ దంపతులు నవగ్రహ యాగం, చండీ యాగం నిర్వహిస్తు న్నారు. యాగానికి సంబంధించి శుక్రవారం(సెప్టెంబర్6)10 గంటల నుంచి వేద పండితులతో పూజలు ప్రారంభించారు. ఈ యాగంలో ఎమ్మెల్సీ కవిత కూడా పాల్గొనున్నారని సమాచారం.రాజకీయంగా ప్రతికూల వాతావరణం ఏర్పడటం, కేసుల ఇబ్బందుల కారణంగా పండితుల సూచన మేరకు కేసీఆర్ యాగం చేస్తున్నట్లు పార్టీ వర్గాలు చెబుతు న్నాయి. కాగా, కేసీఆర్ కూతురు, కల్వకుంట్ల కవిత ఐదు నెలలు ఢిల్లీ లిక్కర్ కేసులో జైలులో ఉండి ఇటీవల సుప్రీం కోర్టు బెయిల్ ఇవ్వడంతో విడుదలైన విషయం తెలిసిందే.



## ఏపీ,తెలంగాణకు వరద సాయం ప్రకటించిన కేంద్రం..

**తెలంగాణ వీణ/హైదరాబాద్, సెప్టెంబర్ 06:** తెలుగు రాష్ట్రాలను భారీ వర్షాలు ముంచెత్తిన వేళ..ఏపీ, తెలంగాణకు రూ.3,300 కోట్లను తక్షణ సహాయక చర్యల కోసం కేంద్ర ప్రభుత్వం సాయంగా విడుదల చేసినట్లు ప్రకటించింది.ఇప్పటికే కేంద్ర వ్యవసాయశాఖ మంత్రి శివరాజ్సింగ్ చౌహాన్తో పాటు, కేంద్ర బృందం తెలుగు రాష్ట్రాల్లో పర్యటించి వరదల కారణంగా జరిగిన నష్టాన్ని పరిశీలించారు.

## నితీశ్ కుమార్ మళ్లీ పక్కచూపులు!

**తెలంగాణ వీణ/హైదరాబాద్, సెప్టెంబర్ 06:** బిహార్లో సీఎం నితీశ్ కుమార్ మళ్లీ పక్కచూపులు చూస్తున్నారన్న ఊహాగానాలు జోరందుకున్నాయి. విపక్ష ఆర్జేడీ నేత తేజస్వీ యాదవ్తో నితీశ్ భేటీ వార్తలు ఈ ప్రచారానికి బలంచేకూర్చాయి.ఈ ఊహాగానాల మధ్య బీజేపీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా 2 రోజులు బిహార్లో పర్యటిస్తుండడంతో రాజకీయాలు మరింత వేడెక్కించాయి. అయితే, నితీశ్-తేజస్వీల భేటీ కేవలం సమాచార కమిషనర్ నియామకంపైనే అని అధికార వర్గాలు చెబుతున్నాయి.

## కాంగ్రెస్లోకి చేరిన వినేశ్ ఫోగట్, బజరంగ్ పునియా




**తెలంగాణ వీణ/హైదరాబాద్, సెప్టెంబర్ 06:** హర్యానా అసెంబ్లీ ఎన్నికల వేళ కీలక పరిణామం చోటు చేసుకుంది. ముందుగా ఊహించినట్లే స్టార్ రెజ్లర్లు వినేశ్ ఫోగట్, బజరంగ్ పునియా కాంగ్రెస్ పార్టీలో చేరారు.శుక్రవారం మధ్యాహ్నం ఆ పార్టీ జనరల్ సెక్రటరీ కేసీ వేణుగోపాల్ సమక్షంలో హస్తం పార్టీలో చేరారు. స్టార్ రెజ్లర్లకు కేసీ వేణుగోపాల్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఢిల్లీలోని కాంగ్రెస్ ప్రధాన కార్యాలయంలో జరిగిన ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నేతలు పవర్ ఖేరా, హర్యానా కాంగ్రెస్ చీఫ్ ఉదయ్భాను పలువురు పాల్గొన్నారు.

## ప్రభుత్వానికి నివేదికను సమర్పించిన కలెక్టర్లు

**తెలంగాణ వీణ/ఖమ్మం, సెప్టెంబర్ 06:** తెలంగాణ లో భారీ వర్షాల కారణంగా రాష్ట్రంలో 7వేల ఇళ్లు కూలిపోయాయని ప్రభుత్వానికి కలెక్టర్లు రిపోర్ట్ ఇచ్చారు. కొన్ని పూర్తిగా కొన్ని పాక్షికంగా దెబ్బతిన్నాయని తెలిపారు. దీంతో బాధితులకు ఇందిరమ్మ గృహాలు ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించింది. కూలిన ఇళ్లలో ఎక్కువగా ఖమ్మం, భద్రాద్రి జిల్లాల్లోనే ఉన్నాయి. ఇందిరమ్మ ఇళ్ల స్కీమ్ కింద స్థలం ఉంటే రూ. 5లక్షలు, లేని వారికి స్థలం,రూ. 5లక్షలు ఇస్తామని ప్రభుత్వం గతంలో ప్రకటించింది.

## తప్పనిసరి పరిస్థితుల్లో సచివాలయానికి వెళ్లాల్సి వచ్చింది: బండి సంజయ్

**తెలంగాణ వీణ/హైదరాబాద్, సెప్టెంబర్ 06:** భారీ వర్షాలు, వరదల వల్ల తెలుగు రాష్ట్రాలు బాగా నష్టపోయాయని కేంద్రమంత్రి బండి సంజయ్ అన్నారు. అన్ని అంశాలు కేంద్రం దృష్టిలో ఉన్నాయన్నారు.తెలంగాణ ప్రభుత్వం నివేదిక అందిందని చెప్పారు. నివేదికలను పరిశీలించి నిబంధనల ప్రకారం తెలంగాణ, ఏపీకి కేంద్రం సహాయం చేస్తుందని చెప్పారు. హోటల్ హరిత ప్లాజాలో మంత్రి సంజయ్.. మీడియాతో ఇష్టాగోష్టిగా మాట్లాడారు. ఇది రాజకీయాలతో కూడిన సమస్య కాదని, ప్రజలు కష్టాల్లో ఉన్నప్పుడు సహాయం చేయాల్సిన బాధ్యత ప్రభుత్వాలపై ఉంటుందని అన్నారు."ఎస్డీఆర్ఎఫ్ నిధులు రూ.1,345 కోట్లు ఉన్నాయి. గత ప్రభుత్వం ఈ నిధులను వాడుకోలేకపోయింది. ఈ విషయాన్ని కేంద్రం దృష్టికి తీసుకెళ్తాం. తెలంగాణను అన్ని విధాలుగా ఆదుకుంటామని కేంద్రమంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ చెప్పారు. ప్రజలు ఇబ్బందుల్లో ఉన్నారు కాబట్టి.. రాజకీయాలను పక్కనపెట్టి తప్పనిసరి పరిస్థితుల్లో సచివాలయానికి వెళ్లాను. గతంలో వరదలు వచ్చినప్పుడు ఎప్పుడూ గత ప్రభుత్వం కేంద్రమంత్రుల్ని పిలవలేదు.. కలవలేదు"అని బండి సంజయ్ అన్నారు.



## వరదలతో దెబ్బతిన్న రాష్ట్రాలకు కేంద్రం చేయూత

(మొదటి పేజీ తరువాయి)

వివరించారు. ఎస్డీఆర్ఎఫ్ నిధుల విడుదల విషయంలో మార్గదర్శకాలను సడలించాలని కోరారు. సచివాలయంలో కేంద్ర మంత్రికి వరద ప్రభావం, నష్టాన్ని ముఖ్యమంత్రి, అధికారులు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. ఆంధ్రప్రదేశ్కు ఎలాంటి సాయం చేస్తారో తెలంగాణకూ అదే స్థాయిలో చేయాలని, రెండు రాష్ట్రాలనూ ఒకే విధంగా చూడాలని సీఎం కోరారు. పలు జిల్లాల్లో ఒక్క రోజే 40 సెం.మీ వర్షంకురిసిందని, వరద ప్రభావిత జిల్లాల్లో పరిస్థితి దారుణంగా ఉందని సీఎం చెప్పారు. రహదారులు, ఇళ్లు, బ్రిడ్జిలు పూర్తిగా దెబ్బతిన్నాయని.. రాకపోకలు స్తంభించాయని సీఎం తెలిపారు. ప్రభావిత ప్రాంతాల్లో తీవ్ర పంట నష్టం జరిగిందని.. పొలాలన్నీ రాళ్లు, ఇసుక మేటలతో నిండిపోయాయని వివరించారు. తక్షణ సాయంగా రాష్ట్ర ప్రభుత్వం తరపున బాధిత కుటుంబాలకు రూ.10వేలు పంపిణీ చేస్తున్నట్లు కేంద్ర మంత్రికి సీఎం చెప్పారు. కేంద్ర మంత్రి బండి సంజయ్, రాష్ట్ర ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాసరెడ్డి, సీఎస్ శాంతికుమారి వివిధ శాఖల ఉన్నతాధికారులు సమావేశంలో పాల్గొన్నారు. ఇవాళ తెలంగాణలో వరద నష్టంపై సచివాలయంలో కేంద్రమంత్రి శివరాజ్ చౌహాన్తో సీఎం రేవంత్ రెడ్డి, అధికారుల సమావేశం ముగిసింది. రాష్ట్రంలో జరిగిన వరద ప్రభావిత ప్రాంతాల దృశ్యాలను పవర్ పాయింట్ ప్రజెంటేషన్, ఫోటో ఎగ్జిబిషన్ ద్వారా వివరించారు. పలు జిల్లాల్లో ఒకే రోజు అత్యధికంగా 40 సెం.మీ వర్షం కురిసిందని కేంద్ర మంత్రికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు. వరద ప్రభావిత జిల్లాలోని గ్రామాల్లో పరిస్థితి దారుణంగా ఉందని వివరించారు. ఇక రోడ్లు, ఇళ్లు, బ్రిడ్జిలు పూర్తిగా దెబ్బతిన్నాయని, రాకపోకలు స్తంభించాయని ఆయన తెలిపారు. తక్షణ సాయంగా రాష్ట్ర ప్రభుత్వం తరపున బాధిత కుటుంబాలకు రూ.10వేలు పంపిణీ చేస్తున్నామని పేర్కొన్నారు. ప్రభావిత ప్రాంతాల్లో తీవ్ర పంట నష్టం జరిగిందని, పొలాలన్నీ రాళ్లు, ఇసుక మేటలతో నిండిపోయాయని అధికారులు పరిస్థితిని వివరించారు.

# బాధితురాలిని పరామర్శించే తీరిక సీఎంకు లేదా?: హరీశ్‌రావు

**తెలంగాణ వీణ/హైదరాబాద్, సెప్టెంబర్ 06:** గాంధీ ఆస్పత్రిలో ఆసిఫాబాద్ జిల్లా జైనూర్ ఘటన బాధితురాలిని భారాస నేతలు పరామర్శించారు. ఆస్పత్రికి మాజీ మంత్రులు హరీశ్‌రావు, సబితా ఇంద్రారెడ్డి, సునీతా లక్ష్మారెడ్డి, తలసాని శ్రీనివాస్‌యాదవ్, మల్లారెడ్డి వెళ్లారు.అందుతున్న చికిత్సపై వైద్యులతో మాట్లాడారు. అనంతరం మాజీ మంత్రులు మీడియాతో మాట్లాడారు.ఇది అత్యంత పాశవిక ఘటన అని మాజీ మంత్రి హరీశ్‌రావు అన్నారు. రాష్ట్రంలో ఇలాంటివి నిత్యకృత్యమయ్యాయని ఆరోపించారు. బాధితురాలిని పరామర్శించే తీరిక కూడా సీఎంకు లేదా అని ప్రశ్నించారు. ఆమెకు రూ.10లక్షల పరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. "రాష్ట్ర ప్రభుత్వం మొద్దునిద్ర వీడటం లేదు. 9 నెలల కాంగ్రెస్ పాలనలో మహిళలపై చాలా అత్యాచారాలు జరిగాయి. గత పదేళ్ల తెలంగాణను కేసీఆర్ అద్భుతంగా పాలించారు. శాంతిభద్రతలను పటిష్ఠంగా అమలు చేశారు. ఇప్పుడు హైదరాబాద్ బ్రాండ్ ఇమేజ్‌ను దెబ్బతీస్తున్నారు. రాష్ట్ర ప్రతిష్ఠ మసకబారుతోంది. స్మగుల్డ్ వెపన్స్ బయటపడుతున్నాయి. ఒకప్పుడు బిహార్‌లో ఉండే నాటు తుపాకులు.. తెలంగాణలో రాజ్యమేలుతున్నాయి. కేంద్రహోంశాఖ జోక్యం చేసుకుని రాష్ట్రంలో రక్షణ వ్యవస్థను పటిష్ఠం చేయాలి. ప్రశ్నిస్తే అక్రమ కేసులు పెడుతున్నారు. వరద నిర్వహణ, సహాయం, రుణమాఫీ, విద్యా వ్యవస్థ నడపటంలో ప్రభుత్వం విఫలమైంది"అని హరీశ్‌రావు ఆరోపించారు."జైనూర్ ఘటనను అందరూ ఖండించాలి. 8 నెలల్లో శాంతిభద్రతలను గాలికొదిలేశారు. మహిళల పట్ల ఈ ప్రభుత్వంలో చులకన భావం కనిపిస్తోంది. ఇలాంటి ఘటనలపై కనీసం స్పందించే తీరిక సీఎంకు లేదు. ఈ తరహా కేసులను పరిష్కరించి బాధితులకు సత్వర న్యాయం జరిగేందుకు ఫాస్ట్‌ట్రాక్ కోర్టులను ఏర్పాటు చేయాలి"- సబితా ఇంద్రారెడ్డి "ఈ ఘటనను తీవ్రంగా ఖండిస్తున్నాం. ప్రభుత్వం పరామర్శలకే పరిమితం అవుతోంది తప్ప న్యాయం జరిగేలా చూడటం లేదు. ఈ ఘటనకు కారకులను గుర్తించి కఠిన చర్యలు తీసుకోవాలి": సునీతా లక్ష్మారెడ్డి



## వరదల్లో మృతులు 16 మంది కాదు 31మంది : కేటీఆర్



**తెలంగాణ వీణ/హైదరాబాద్, సెప్టెంబర్ 06:** రాష్ట్రంలో కురిసిన భారీ వర్షాలకు వచ్చిన వరదల్లో మృతి చెందింది 16 మంది కాదని, 31 మంది అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పేర్కొన్నారు.పార్టీ వద్ద మృతుల పూర్తి వివరాలు ఉన్నాయని పేర్కొన్నారు. రష్యాలో ఉన్న ఆయన శుక్రవారం ట్విట్టర్ వేదికగా మృతుల వివరాలను పోస్టు చేశారు. వరదల్లో మృతి చెందిన వారి తుది జాబితాను విడుదల చేయడంలో సీఎంఓ ఎందుకు మౌనంగా ఉందని ప్రశ్నించారు. ప్రజలకు మృతుల పేర్లు, వివరాలు తెలియాల్సి ఉందన్నారు. ఇది కేవలం నిర్వహణ లోపం మాత్రమే కాదు, తెలంగాణ ప్రజల కష్టాలను అపహాస్యం చేయడమేనన్నారు. కేవలం 16 మంది మాత్రమే మరణించారని ప్రభుత్వం ఎలా నిర్ధారణకు వచ్చిందో చెప్పాలన్నారు. గతంలో సీఎం రేవంత్ రెడ్డి డిమాండ్ చేసిన విధంగా ఒక్కో మృతుడి కుటుంబానికి రూ.25 లక్షలు ఎందుకు పంపిణీ చేయడం లేదో కూడా వివరించాలని డిమాండ్ చేశారు.

## ఆప్ సంచలన నిర్ణయం.. ఒంటరిగానే బరిలోకి!

**తెలంగాణ వీణ/ఢిల్లీ, సెప్టెంబర్ 06:** హర్యానా అసెంబ్లీ ఎన్నికలకు సంబంధించి.. ఆప్ పార్టీ సంచలన నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. ఆప్, కాంగ్రెస్ పార్టీ ల మధ్య పొత్తు కుదరక పోవడంతో ఆప్ ఈ నిర్ణయం తీసుకుంది.దీంతో ఒంటరిగానే ఆప్ పార్టీ బరిలోకి దిగాలని యోచిస్తున్నట్లు తెలుస్తోంది. ఇటీవల జరిగిన లోకసభ ఎన్నికలలో రెండు పార్టీలు పొత్తు పెట్టుకున్నప్పటికీ.. ఆప్ ఆశించిన స్థాయిలో ప్రజల మద్దతు కూడగట్టలేకపోయింది.ఈ నేపథ్యంలోనే హర్యానా అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ.. ఆప్ కు ఎక్కువ సీట్లు ఇవ్వడానికి మొగ్గు చూపడం లేదు.కేవలం 5-6 సీట్లు మాత్రమే ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నట్లు తెగేసి చెప్పింది. అయితే కాంగ్రెస్ ను ఆప్ 10 సీట్లు కోరింది. ఎంతకూ ఈ పొత్తు కుదరకపోవడంతో.. ఒంటరిగానే బరిలోకి దిగాలని ఆప్ నిర్ణయించుకున్నట్లు తెలుస్తోంది. కాగా, హర్యానాలో మొత్తం 90 అసెంబ్లీ స్థానాలుండగా.. అక్టోబర్ 5 న ఎన్నికలు జరగనున్నాయి. అదే నెల 8 న ఫలితాలు విడుదల చేయనున్నారు.



## జైనూరు ఘటనపై ప్రభుత్వం సీరియస్.. చర్యలు ప్రారంభం

**తెలంగాణ వీణ/హైదరాబాద్, సెప్టెంబర్ 06:** జైనూరు ఘటనపై ప్రభుత్వం సీరియస్ అయింది. విచారణ అధికారి, డీఎ అసిఫాబాద్ డీఎస్పీ సదయ్యపై విమర్శలు రావడంతో వేటు వేసింది. ఆయన్ను బదిలీ చేసి..కొత్త డీఎస్పీగా కరుణాకర్‌ను నియమించింది. ఈ మేరకు శుక్రవారం ఉత్తర్వుల జారీ చేసింది. కాగా, ఆసిఫాబాద్ జిల్లా జైనూరులో గిరిజన మహిళపై ఆటో డ్రైవర్ అత్యాచార యత్నం చేసిన విషయం తెలిసిందే. దీంతో బాధిత మహిళ, నిందితుడి తరపు వర్గాల మధ్య ఘర్షణ జరిగింది.ఈ కేసును ఫాస్ట్ ట్రాక్ కోర్టులో విచారణ చేపట్టాలని పోలీస్ ఉన్నతాధికారులు నిర్ణయించారు. ఇప్పటికే నిందితుడిని అరెస్టు చేసిన పోలీసులు పలు సెక్షన్ల కింద కేసులు నమోదు చేశారు. బాధితురాలికి గాంధీ ఆస్పత్రిలో చికిత్స అందిస్తున్నారు. కేసు తీవ్రత దృష్ట్యా డీఎస్పీ నేతృత్వంలోని ప్రత్యేక బృందం ఈ కేసును దర్యాప్తు చేస్తోంది. మరోవైపు, బుధవారం జైనూరులో ఇరు వర్గాల మధ్య ఘర్షణ నేపథ్యంలో పోలీసులు కట్టుదిట్టమైన చర్యలు చేపట్టారు.

## జల్ సంచయ్ జన్ భగీదారీ కార్యక్రమాన్ని ప్రారంభించిన మోడీ

**తెలంగాణ వీణ/ఢిల్లీ, సెప్టెంబర్ 06:**ప్రధాని మోడీ శుక్రవారం గుజరాత్‌లో కొత్తగా 'జల్ సంచయ్ జన్ భగీదారీ' కార్యక్రమాన్ని ప్రారంభించారు. దీని క్రింద గుజరాత్ అంతటా దాదాపు 24,800 రెయిన్ వాటర్ హార్వెస్టింగ్‌లను నిర్మించనున్నారు.వర్షపు నీటిని సేకరించి, నీటి కొరత సమస్య నుంచి బయటపడటం దీని లక్ష్యం. కార్యక్రమం ప్రారంభం సందర్భంగా మాట్లాడిన మోడీ, నీటి సంరక్షణకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని పిలుపునిచ్చారు. జీవులన్నీ నీటి నుండి ఉద్భవించాయి, అందుకే నీటిని దానం చేయడం, పొదుపు చేయడం చాలా ముఖ్యం. నీటి సంక్షోభాలకు పరిష్కారాలను కనిపెట్టాలి. భవిష్యత్ తరాలను దృష్టిలో ఉంచుకుని నీటి సంరక్షణకు కృషి చేయాలని చెప్పారు.అలాగే, భారతదేశ సాంస్కృతిక చైతన్యంలో నీటి సంరక్షణ ఎల్లప్పుడూ అంతర్భాగం, నీటి కొరతను పరిష్కరించడానికి కొత్త, వినూత్న సాంకేతికతను అవలంబించాల్సిన సమయం ఆసన్నమైందని ప్రధాని అన్నారు. ఈ సందర్భంగా, ప్రస్తుతం పలు రాష్ట్రాల్లో వస్తున్న వరదలపై కూడా ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. గుజరాత్‌లో ఇంత భారీ వర్షాలు గతంలో ఎన్నడూ చూడలేదు. దేశంలోని మరికొన్ని రాష్ట్రాలు కూడా వరదలతో కొట్టుమిట్టాడుతున్నాయి. ఇలాంటి విపత్కర సమయాల్లో దేశ ప్రజలు ప్రతి ఒక్కరూ భుజం భుజం కలిపి సహాయం చేసుకుంటున్నారు. అన్ని శాఖలు కూడా వరదలపై సమన్వయంతో పని చేస్తున్నాయని మోడీ చెప్పారు.



తెలంగాణ వీణ
తెలంగాణ వీణ ద్వారా జన్మదిన, వివాహ, షష్ఠిపూర్తి, పదవీ విరమణ, వ్యాపార, ఉద్యోగ, లీగల్ నోటీసులు, బహిరంగ ప్రకటనలు మరియు ఏ ఇతర ప్రకటనలైనా సంప్రదించండి
8328209811

## పర్యావరణ పరిరక్షిద్దాం ,మట్టి గణపతి విగ్రహాలను పూజిద్దాం: కార్పొరేటర్ రాజ్యలక్ష్మి




**తెలంగాణ వీణ/మల్కాజ్గిరి:** పర్యావరణాన్ని పరిరక్షిద్దాం మట్టి వినాయక విగ్రహలను పూజిద్దాం అని వినాయక నగర్ డివిజన్ కార్పొరేటర్ రాజ్యలక్ష్మి తెలిపారు. శుక్రవారం వినాయక డివిజన్ పరిధిలోని ఆనందబాగ్ కమిటీ హాల్ నగర్, దీన్ దయాల్ నగర్ కమిటీ హాల్, వాజ్పేయి నగర్ మండల ప్రజా పరిషత్ స్కూల్లో ఉచిత మట్టి గణపతి విగ్రహాలను కార్పొరేట్ రాజ్యలక్ష్మి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ వి ఎస్ సుబ్రహ్మణ్యం రవికుమార్, రాజేందర్ , దీన్ దయాల్ నగర్ ,ఉపేందర్, గోపీనాథ్, మహిళలు సంగీత మాధవి, తదితరులు పాల్గొన్నారు

## పవర్ బోర్‌ను ప్రారంభించిన మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి



**తెలంగాణ వీణ/మల్కాజిగిరి:** మల్కాజిగిరి డివిజన్ పరిధిలోని ఓల్డ్ నేరేడ్మెట్ జెడ్ పి హెచ్ ఎస్ ప్రభుత్వ పాఠశాలలో పవర్ బోర్‌ను మల్కాజిగిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు స్విచ్ ఆన్ చేసి ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ ప్రేమ్ కుమార్, బి బ్లాకు అధ్యక్షుడు వెంకటేష్ యాదవ్, జి ఎన్ వి సతీష్ కుమార్, పిట్టల శ్రీనివాస్ ధర్మేష్ యాదవ్, జీడి సంపత్ గౌడ్ మహేందర్ గౌడ్ నరేందర్ గౌడ్ రాందాస్ సంతోష్ కావలి శ్రీనివాస్ సానాది శంకర్ బాలరాజు యాదవ్ అగమయ్య, బాబు, సత్యనారాయణ, భాను ప్రకాష్ యాదవ్ సంపత్ యాదవ్, కన్నా ధరణి కుమార్ మీనా కుమారి, తదితరులు పాల్గొన్నారు.

## వార్డు కార్యాలయంలో మట్టి గణపతి విగ్రహాల పంపిణీ...



**తెలంగాణవీణ/కాప్రా:** వినాయక చవితి సందర్భంగా మీర్పేట్ హెచ్‌బి కాలనీ వార్డు కార్యాలయంలో జీహెచ్ఎంసీ అందిస్తున్న మట్టి గణపతి విగ్రహాలను ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి స్థానిక కార్పొరేటర్ జేరిపోతుల ప్రభుదాస్, మాజీ కార్పొరేటర్ గుండారపు శ్రీనివాస్ రెడ్డి గార్లతో కలిసి డివిజన్ ప్రజలకు పంపిణీ చేశారు. వారు మాట్లాడుతూ ప్లాస్టర్ ఆఫ్ పారిస్ విగ్రహాల వల్ల పర్యావరణం కలుషిత మవుతుందని, దీని నివారణ కోసం ప్రతి ఒక్కరూ మట్టి వినాయకులను పూజించాలని కోరారు. పర్యావరణ పరిరక్షణ ముఖ్య ఉద్దేశంగా ఈ యొక్క బంక మట్టితో తయారు చేసిన గణనాధులను పంపిణీ చేయడం జరుగుతుందని తెలిపారు. మున్సిపల్ సిబ్బందితోపాటు సంక్షేమ సంఘ నాయకులు, బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

## పిసిసి అధ్యక్షుడిగామహేష్ కుమార్ గౌడ్ నియామకం పట్ల హర్షం వ్యక్తం చేసిన కోమటిరెడ్డి



**తెలంగాణవీణ/కరీంనగర్ టౌన్, సెప్టెంబర్ 06:** నూతన తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులుగా బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ నియామకం పట్ల సుడా చైర్మన్, నగర కాంగ్రెస్ అధ్యక్షుడు కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి హర్షం వ్యక్తం చేశారు.గత కాంగ్రెస్ ప్రభుత్వ హాయంలో ఉమ్మడి రాష్ట్ర గిడ్డంగుల సంస్థకు మహేష్ కుమార్ గౌడ్ చైర్మన్‌గా నరేందర్ రెడ్డి డైరెక్టర్‌గా పనిచే శారు.అదే కార్పొరేషన్‌కు నరేందర్ రెడ్డి చైర్మన్‌గా పనిచేశారు.

# మెదక్ పార్లమెంట్ నియోజకవర్గాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దాలి

**- ఏంపీ రఘునందన్ రావు**

**అధికారులు సమన్వయంతో పని చేయాలి**

**ప్రభుత్వ పథకాలను ప్రజలు సద్వినియోగ పరుచుకునేలా చూడాలి**

**రెండుపడక గదుల ఇళ్లకేటాయింపును పునఃపరిశీలించి అర్హులకు అందేలా చూడాలి**

**వికలాంగులకుఉపకరణాలు అందించాలి**

**మెదక్ ప్రభుత్వ వైద్య కలశాల కోసం కృషి చేస్తా**

**- మెదక్ పార్లమెంట్ సభ్యులు రఘునందన్ రావు**




**తెలంగాణవీణ/మెదక్:** కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ద్వారా అమలయ్యే సంక్షేమ పథకాలు సకాలంలో లబ్దిదారులకు అందేలా చూడాలని మెదక్ పార్లమెంట్ సభ్యులు రఘునందన్ రావు సూచించారు.శుక్రవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన జిల్లా అభివృద్ధిపై కో– ఆర్డినేషన్ సమావేశానికి ఎంపీ రఘునందన్ రావు అధ్యక్షత వహించారు. జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, మెదక్ మున్సిపల్ చైర్మన్ చంద్రపాల్, డి ఆర్ డి ఓ శ్రీనివాసరావు సంబంధిత విద్య, వైద్యం వ్యవసాయం ఇరిగేషన్ ఆర్డబ్ల్యూఎస్, పంచాయతీరాజ్ సివిల్ సప్లై, హౌసింగ్, జిల్లా గ్రామీణ అభివృద్ధి సంబంధిత శాఖల సమగ్ర సమాచారాన్ని ఆయా శాఖల అధికారుల ద్వారా తెలుసుకున్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రణాళిక ప్రకారం ప్రజా పయోగార్థం అమలుచేసే ప్రతి పథకం గురించి ప్రజలకు అవగాహన కల్పించడంతో పాటు, అవి అర్హులైన లబ్ధిదారులకు అందేలా అధికారులు చూడాలని అన్నారు. యం.జి.యన్.ఆర్.ఈ.జి.యస్ పథకం ద్వారా జిల్లాలో గ్రామ పంచాయతీ భవనాల నిర్మాణలు చేయాలన్నారు. జిల్లాలోఇప్పటి వరకు కేటాయించిన రెండు పడక గదులు అర్హులకు అందాయా సమీక్షించి అర్హులకు పట్టాలనుఅందించే పనులు చేపట్టాలన్నారు. నిర్మాణాలుపూర్తయి పంపిణీకి సిద్ధంగా ఉన్న వాటిని అసలైన లబ్దిదారులకు అందించాలని సూచించారు. రాజీవ్ఆరోగ్య శ్రీ వైద్య సేవలు రోగులకు అందించడంలో ప్రైవేటు ఆసుపత్రులు ఇబ్బందులకు గురి చేయకుండాచూడాలని, టి డయాగ్నోస్టిక్ కేంద్రాన్ని, ఆసుపత్రులలో అధికారులు తనిఖీలు చేపట్టాలన్నారు. జిల్లాలోడెంగ్యూ, సీజనల్ వ్యాధులు ప్రబలకుండా పటిష్టమైన చర్యలు చేపట్టాలని, అన్ని ఆరోగ్య కేంద్రాల్లోఅవసరమైన మందులు అందుబాటులో ఉండేలా చూడాలన్నారు. సదరం క్యాంప్ నిర్వహించాలని, సమాచారం పక్కగా ప్రజలకందించాలన్నారు. మెదక్ మెడికల్ కాలేజీ ఏర్పాటుకు జిల్లా కలెక్టర్ ద్వారా రాష్ట్ర ప్రభుత్వా నివేదిక అందించి కేంద్ర హెల్త్ సెక్రెటరీని సంప్రదించి శక్తి వంచన మేరకు కృషి చేస్తారన్నారు. మెదక్ మున్సిపాలిటీలో శానిటేషన్ విషయంలో పకడ్బందీగా చర్యలు చేపట్టాలన్నారు.సెయిల్ హెల్త్ కార్డు కోసం నర్సింగ్ మండలన్ని ఫైలాట్ ప్రాజెక్టు కింద ఎంపిక చేశాం..రైతుల సమస్యలు,ధరణి సమస్యలు క్షేత్రస్థాయిలో పరిష్కరించాలని సూచించారు. జాతీయ రహదారుల విషయంలో టెంపుల్ దగ్గర పది పిట్ల రోడ్ ఉన్నపుడు టెంపుల్ విషయంలో [illegible] వ్యవహరించాలన్నారు.మన ఊరు మన బడి కింద పూర్తయిన మనోహరబాద్ ,యవాపూర్ పాఠశాలలు క్షేత్రస్థాయిలో సందర్శిస్తానన్నారు. మెదక్ మెడికల్ విషయంలో కాలేజి నివేదిక జిల్లా కలెక్టర్ ద్వారా రాష్ట్ర ప్రభుత్వానికి వెళ్ళిందనీరాష్ట్ర ప్రభుత్వం నుండి నివేదిక తీసుకొని త్వరలోనే కేంద్రం హెల్త్ సెక్రటరీ ని కలిసి వచ్చేలా చూస్తామని తెలిపారు. ఈ దిశా కమిటీ సమావేశంలో జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ దిశా కమిటీ లో పార్లమెంట్ సభ్యులు చర్చించిన అంశాలను సంబంధిత శాఖల ద్వారా సమావేశాలు నిర్వహించుకుని తగు ఆదేశాలు జారీ చేస్తూ నిర్దేశిత గడువు తేదీలోగా నివేదికలు తయారు చేసుకుని పరిష్కరించే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు.ప్రజావాణి పెండింగ్ దరఖాస్తులు విషయంలో ప్రభుత్వ అర్హతలను మేరకు పరిష్కరించే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు ధరణి భూ సమస్యలు అదనపు కలెక్టర్ రెవిన్యూ ద్వారా పరిక పరిష్కరిస్తున్నామని వివరించారు.ఈ కార్యక్రమంలో తూప్రాన్ మున్సిపల్ చైర్మన్ మామిడ్ల జ్యోతి కృష్ణ,నర్సాపూర్ మున్సిపల్ చైర్మన్ అశోక్ గౌడ్ ,అదికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# వీరనారి చాకలి ఐలమ్మ జయంతి ఉత్సవాలకు ఘనంగా ఏర్పాట్లు

**- పాలకుర్తి చాకలి ఐలమ్మ స్మారక భవనానికి స్థల పరిశీలన చేయాలని అధికారులకు ఆదేశాలు - చాకలి ఐలమ్మ జయంతి ఉత్సవాలు,వర్ధంతి కార్యక్రమం కోసం కోసం 15 లక్షలు విడుదల చేసిన బీసీ సంక్షేమ శాఖ**



**తెలంగాణవీణ/హైదరాబాద్ , సెప్టెంబర్ 6:**ఈనెల 26 వ తేదిన తెలంగాణ ఉద్యమకారిణి, వీరవనిత తొలి భూ పోరాటానికి నాంది పలికిన వీరమాత, సామాజిక ఆధునిక పరిణామానికి నాంది పలికిన స్త్రీ ధైర్యశాలి చాకలి ఐలమ్మ జయంతి ఉత్సవాలను అధికారికంగా ఘనంగా నిర్వహించడానికి ప్రభుత్వం అన్ని ఏర్పాట్లు చేస్తుందని రవాణా మరియు బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. 2022 నుండి తెలంగాణ ప్రభుత్వం ఐలమ్మ జయంతిని అధికారికంగా నిర్వహిస్తోంది. ప్రజా పాలన లో కాంగ్రెస్ ప్రభుత్వం చాకలి ఐలమ్మ జయంతి ఉత్సవాలపై మంత్రి పొన్నం ప్రభాకర్ అధ్యక్షతన సమీక్షా సమావేశం జరిగింది. సమీక్షా సమావేశంలో షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ,రాష్ట్ర వ్యాప్తంగా ముఖ్యమైన రజక నేతలు పాల్గొన్నారు.చాకలి ఐలమ్మ జయంతి ఉత్సవాలు, వర్ధంతి కార్యక్రమం కోసం బీసీ సంక్షేమ శాఖ 15 లక్షల రూపాయలు కేటాయించింది. అందులో ఈనెల 26 న రవీంద్ర భారతిలో జరిగే జయంతి కార్యక్రమాల కోసం 12 లక్షల రూపాయలు కేటాయించగా, 10 వ తేది జరిగే వర్ధంతి కార్యక్రమం కోసం 3 లక్షలు కేటాయించారు.ఉత్సవాల కోసం ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ చైర్మన్ గా 40 మందితో కూడిన ఒక కమిటీని ఏర్పాటు చేశారు. పాలకుర్తి లో చాకలి ఐలమ్మ స్మారక భవన నిర్మాణానికి ఉన్న అనువైన స్థలాలను అధికారులతో పరిశీలించాలని పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి కి సూచించారు. ఇప్పటికే ఉన్న చాకలి ఐలమ్మ విగ్రహ రోడ్డు పనుల నేపథ్యంలో తొలగించిన గద్దె నిర్మాణం ఇతర ఏర్పాట్లను పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.ఈ నెల 26 వ తేదీన ప్రభుత్వం తరుపున రవీంద్ర భారతిలో అధికారికంగా చాకలి ఐలమ్మ జయంతి ఉత్సవాలు జరుపుకోవడంతో పాటు భూమి కోసం, భుక్తి కోసం,విముక్తి కోసం ఆమె త్యాగం గ్రామగ్రామాన తెలిసేలా అన్ని గ్రామాల్లో ఉత్సవాలు జరపాలని కమిటీ సభ్యులకు మంత్రి పొన్నం ప్రభాకర్ సూచించారు.

# ప్రైవేట్ టీచర్లను ప్రభుత్వం ఆదుకోవాలి

**- యునైటెడ్ ముస్లిం మైనార్టీ రైట్స్ ఆర్గనైజేషన్ డిమాండ్**

**తెలంగాణవీణ/కోరుట్ల, సెప్టెంబర్ 6:**ప్రైవేట్ టీచర్ల పేదరికం ఇటీవల గమనించదగ్గ సమస్యగా మారింది. ఎక్కువమంది ప్రైవేట్ టీచర్లు అతి తక్కువ వేతనాలు, ఆర్థిక అ సమర్ధత, మరియు స్వల్ప సౌక ర్యాలతో పనిచేస్తున్నారు. వీరు ఎక్కువ భాగం తమ జీవన ప్రమాణాలను క్షీణంగా నడపక తప్పలేదు. ఈ పరిస్థితి వారు నిరంతరం ఎదుర్కొంటున్న ఆరోగ్య సమస్యలు, కుటుంబ బాధ్యతలు మరియు సమాజంలో ప్రాధాన్యం లేనట్లుగా అర్థం అవుతుంది.ప్రైవేట్ టీచర్లు విద్యా రంగంలో కీలక పాత్ర పోషిస్తున్నారు. వారు విద్యార్థులకు విలువైన విద్యను అందించడమే కాకుండా, నైతిక విలువలు, సామాజిక బాధ్యతలను కలిగి వారి వ్యక్తిత్వం మరియు భవిష్యత్తును గట్టి రూపొందిస్తారు. వారి కృషి, సమర్ధన, మరియు నిబద్ధత వలన, సమాజం మంచితనం మరియు అభివృద్ధిని సాధించేందుకు ముందుకు సాగుతోంది.ఈ నేపథ్యంతో, యునైటెడ్ ముస్లిం మైనార్టీ రైట్స్ ఆర్గనైజేషన్ ఈ పేదరికాన్ని దృష్టిలో ఉంచుకుని, ప్రైవేట్ టీచర్ల సంక్షేమం కోసం ముఖ్యమైన డిమాండ్లను ఉత్పత్తి చేసింది. వారు ప్రభుత్వాన్ని 20 లక్షల రూపాయల వరకు హెల్త్ కార్డులు, డబుల్ బెడ్రూమ్ ఇండ్లు, 50 లక్షల రూపాయల ప్రమాద భీమా, మరియు 60 సంవత్సరాలు పైబడి ఉన్న టీచర్లకు నెలవారీ 20 వేల రూపాయల పెన్షన్ అందించాలని ప్రభుత్వాన్ని కోరారు.ఈ డిమాండ్లతో, టీచర్ల జీవన ప్రమాణాలను మెరుగు పరచడం, ఆరోగ్య సంరక్షణను మెరుగు పరచడం, మరియు వారి సేవల ద్వారా సమాజానికి మరింత మేలు చేయడం కోసం అవసరమైన చర్యలను ప్రభుత్వం తీసుకోవాలని మహమ్మద్ ముజాహిద్ డిమాండ్ చేసారు. త్వరలోనే యునైటెడ్ ముస్లిం మైనార్టీ రైస్ ఆర్గనైజేషన్. సమస్యలను విద్యాశాఖ మంత్రి ఆయన గౌరవనీయులైన ముఖ్య మంత్రిని కలిసి సమస్యల పరిష్కారం కోసం యునైటెడ్ ముస్లిం మైనార్టీ రైస్ ఆర్గనైజేషన్ కమిటీ సభ్యులు త్వరలోనే ప్రభుత్వంతో సమావేశమై ఈ సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తుందని తెలిపారు.



# ప్రభుత్వ ఆసుపత్రిని ఆకస్మిక తనిఖీ చేపట్టిన ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య,యాదాద్రి జిల్లా కలెక్టర్ హనుమంతు కె జండగే





**తెలంగాణ వీణ/యాదగిరిగుట్ట:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రిని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య ,యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంత్ కే జండగే ఆకస్మిక తనిఖీ చేశారు.ఆసుపత్రిని బీర్ల ఐలయ్య సందర్శిస్తూ ఆస్పత్రిలో అవసరమయ్యే సౌకర్యాలు లేనప్పుడు ప్రభుత్వం దృష్టికి ఎందుకు తీసుకురాలేదని ప్రశ్నించారు.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విద్య వైద్యం పై ఎక్కువ ప్రాధాన్యత ఇస్తుందన్నారు. ప్రజలకు,రోగులకు వైద్యులు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండాన్నారు.ఆసుపత్రిని 50 పడకల ఆసుపత్రిగా మారుస్తామన్నారు,ప్రస్తుతం దయాలసిస్ కేంద్రంలో ఉన్న బెడ్ల కంటే ఎక్కువ బెడ్లను ఏర్పాటు కు కృషిచేస్తామన్నారు. ఆసుపత్రిలో అవసరమయ్యే మెడిసిన్ ని ఎప్పటికప్పుడు ప్రజలకు అందించాలని,ల్యాబ్,ఎక్స్ రే,మెడిసిన్,కావాల్సిన స్టాఫ్ కి సంబంధించిన వివరాలను అందించాలన్నారు.

# పర్యావరణ పరిరక్షణకు సామాజిక బాధ్యత వహించాలి: వాటర్ వర్క్స్ ఎండి అశోక్ రెడ్డి

**తెలంగాణవీణ/కాప్రా:** పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరు సామాజిక బాధ్యత వహించి పర్యావరణాన్ని కాపాడే క్రమంలో కృషి చేయాలని వాటర్ వర్క్స్ ఎండి అశోక్ రెడ్డి పేర్కొన్నారు. వినాయకుని ఉత్సవాలు పురస్కరించుకొని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ఆధ్వర్యంలోకాప్రా మాజీ కార్పొరేటర్, లయన్స్ ఆసుపత్రి చైర్మన్ లయన్ కొత్త రామారావు తో కలిసి ఆయనకు మట్టి విగ్రహాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నీటి కాలుష్యాన్ని అరికట్టడానికి మట్టి గణపతులు ఎంతో ఉపకరిస్తాయన్నారు. మట్టి వినాయకులను విరివిగా పంచుతూ పర్యావరణ పరిరక్షణ ప్రచార బాధ్యతను నిర్వహిస్తున్న కొత్త రామారావు సేవలను అభినందించారు. అదేవిధంగా తిరుమల తిరుపతి వెంకటేశ్వర స్వామి మహా ప్రసాదాన్ని సైతం అందజేశారు రు.ఈ కార్యక్రమంలో డివిజన్ టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కాసం మహిపాల్ రెడ్డి, బిజిఆర్ కాలనీ అధ్యక్షులు ఎస్ ఏ రహీం,రాజశేఖర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# గ్రేటర్ జర్నలిస్టుల సొసైటీకి ఇళ్ల స్థలాలివ్వాలి

**- ముఖ్యమంత్రికి సొసైటీ సమావేశం విజ్ఞప్తి**

**తెలంగాణవీణ/హైదరాబాద్:** జర్నలిస్టుల సమస్యల పరిష్కారం విషయంలో రాష్ట్ర ప్రభుత్వం సానుకూలంగా ఉన్నందుకు గ్రేటర్ హైదరాబాద్ జర్నలిస్ట్స్ మ్యూచువల్లీ ఎయిడెడ్ కో-ఆపరేటీవ్ హౌసింగ్ సొసైటీ (జీజేహెచ్ఎస్) ప్రభుత్వానికి, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపింది. ఈ నేపథ్యంలో తమ సొసైటీకి కూడా ఇళ్ల స్థలాలపై సీఎం ప్రకటన చేయాలని, ప్రభుత్వ స్థలం కేటాయిస్తూ వెంటనే జీవో జారీ చేయాలని సమావేశం విజ్ఞప్తి చేసింది. శుక్రవారం చిక్కడపల్లిలోని త్యాగరాయ గానసభలో సొసైటీ అధ్యక్షుడు మామిడి సోమయ్య అధ్యక్షతన సర్వసభ్య సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ఇళ్ల స్థలాల సమస్యపై చర్చించి తీర్మానాలను ఆమోదించారు. ఈ సందర్భంగా సొసైటీ అధ్యక్షులు మామిడి సోమయ్య మాట్లాడుతూ, గ్రేటర్ హైదరాబాద్ జర్నలిస్టుల ఇళ్ల స్థలాల సమస్య చాలా ఏళ్లుగా పెండింగ్ లో ఉందని, గత ప్రభుత్వం సమస్యను పరిష్కరించకుండా జర్నలిస్టులకు మోసం చేసిందని అన్నారు. ఎన్నికలకు ముందు, అధికారలోకి వచ్చిన తర్వాత తాము ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని కలిసి జర్నలిస్టుల ఇళ్ల స్థలాల సమస్యను పరిష్కరించాలని కోరామని, సమస్యను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారని అన్నారు. తమ సొసైటీలో ఉన్న దాదాపు 1300 మంది జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలని కోరుతూ ఇటీవల మంత్రులు పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి,పొన్నం ప్రభాకర్, శ్రీధర్ బాబు తదితర మంత్రులను, మీడియా అకాడమీ ఛైర్మన్ శ్రీనివాసరెడ్డిని కలిసి విన్నవించామన్నారు. సీఎం పలు సందర్భాల్లో జర్నలిస్టులకు ఇళ్లస్థలాల విషయంలో సానుకూలంగా ఉన్నట్లు చెప్పారని అన్నారు. 2008లో ఏర్పడిన తమ సొసైటీకి కూడా రేవంత్‌రెడ్డి ఇంటి స్థలం ఇస్తారన్న సంపూర్ణ విశ్వాసం ఉందని మామిడి సోమయ్య ధీమా వ్యక్తంచేశారు. జవహర్ లాల్ నెహ్రూ సొసైటీకి ఇళ్ల స్థలాలు ఇవ్వనున్న నేపథ్యంలో తమకూ ఇచ్చేలా ప్రకటన చేయాలని ఆయన సీఎంను కోరారు. అలాగే ప్రకటనతోపాటు నిర్ణీత సమయంలో ఇంటి స్థలం ఇచ్చేలా ప్రకటన చేయాలని సర్వసభ్య సమావేశం ప్రభుత్వాన్ని కోరింది. ఈ సందర్భంగా పలు తీర్మానాలను సమావేశం ఆమోదించింది. ఈ సమావేశంలో సొసైటీ కార్యదర్శి బొల్లం శ్రీనివాస్ నివేదిక సమర్పించగా సొసైటీ కోశాధికారి తన్నీరు శ్రీనివాస్, డైరెక్టర్లు యర్రమిల్లి రామారావు, గజ్జల వీరేశం, భాస్కర్ రెడ్డి, మహిళా సభ్యులు నాగవాణి, శాంతి తదితరులు ప్రసంగించారు. ప్రత్యేక అతిథులుగా హాజరైన తెలంగాణ జర్నలిస్టుల సంక్షేమ సంఘం అధ్యక్షుడు,సీనియర్ జర్నలిస్టు ఆనంచిన్ని వెంకటేశ్వర రావు, ఆలిండియా వర్కింగ్ జర్నలిస్ట్స్ అసోసియేషన్ అధ్యక్షుడు కే.కోటేశ్వర రావు మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వం జర్నలిస్టుల ఇళ్ల స్థలాల సమస్యతో పాటు అన్ని సమస్యలను సంపూర్ణంగా పరిష్కరిస్తుందన్న నమ్మకం ఉందని అన్నారు. ముఖ్యమంత్రి చెప్పిన మాట ప్రకారం చేసి చూపించాలని, లేదంటే గత ప్రభుత్వంలో మాదిరిగా జర్నలిస్టుల్లో వ్యతిరేకత వస్తుందని అన్నారు. ఇళ్ల స్థలాల సాధన కోసం గ్రేటర్ జర్నలిస్ట్స్ హౌసింగ్ సొసైటీ చేస్తున్న పోరాటానికి తమ సంఘాలు సంపూర్ణ మద్దతు ఇస్తాయని అన్నారు.






# ప్రభుత్వ జూనియర్ కళాశాల భూమిని కాపాడాలి

**సుర్వి మణికంఠ ,ఏబీవీపీ నల్గొండ విభాగ్ కన్వీనర్.**



**తెలంగాణ వీణ/యాదగిరిగుట్ట:** యాదగిరిగుట్టలోనీ ప్రభుత్వ జూనియర్ కాలేజ్ యొక్క భూమిని ఓ ప్రైవేటు వ్యక్తి కబ్జా చేసి ప్రికాస్టింగ్ వాల్స్ పెట్టి ప్లాటింగ్ చేయడం జరిగిందని, కావున అధికారులకు ఒకటే విజ్ఞప్తి చేస్తున్నాం ప్రభుత్వము కళాశాలకు కేటాయించిన భూమిని కళాశాలకు అప్పజెప్పాలి అదేవిధంగా కళాశాల భూమిని కబ్జా చేసిన ఆ ప్రైవేట్ వ్యక్తి పై చర్యలు తీసుకోవాలి లేకుంటే ఏబీవీపీ పెద్ద ఎత్తున ఉద్యమం చేస్తదని ఈ సందర్భంగా తెలియశారు.

# పర్యావరణ పరిరక్షణకు మట్టి గణపతులు వాడండి: మల్కాజిగిరి డిసిపి పద్మజ




**తెలంగాణవీణ, కాప్రా:** పర్యావరణాన్ని పరిరక్షించడానికి మట్టి వినాయకులను వినియోగించాలని మల్కాజిగిరి డిసిపి పద్మజా పేర్కొన్నారు. వినాయక చవితి ఉత్సవాలను పురస్కరించుకొని కాప్రా మాజీ కార్పొరేటర్, లయన్స్ ఆసుపత్రి చైర్మన్ కొత్త రామారావు ఆధ్వర్యంలో డీసీపీకి మట్టి గణపతిని అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గణేష్ ఉత్సవాలు ప్రశాంతంగా ఘనంగా నీటి కాలుష్యం లేకుండా నిర్వహించాలని సూచించారు. తిరుపతి ప్రసాదాన్ని మాజీ కార్పొరేటర్ కొత్త రామారావు, బి ఆర్ ఎస్ డివిజన్ -2 ప్రెసిడెంట్ కాసం మహిపాల్ రెడ్డి అందజేశారు. కార్యక్రమంలో బి జె ఆర్ కాలనీ ప్రెసిడెంట్ ఎస్ ఏ రహీమ్, లచ్చిరెడ్డి రాజశేఖర్ రెడ్డి పాల్గొన్నారు.

# మట్టి గణపతి విగ్రహాల పంపిణీ...



**తెలంగాణవీణ/కీసర :** పర్యావరణ పరిరక్షణకు మట్టి గణపతులనే పూజిద్ధామని నాగారం చైర్మన్ కౌకుట్ల చంద్రారెడ్డి అన్నారు. శుక్రవారం మున్సిపల్ పరిధిలో వినాయకచవితి పర్వదినాన్ని పురస్కరించుకుని మట్టి గణపతులను పంపిణీ చేశారు.పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యతగా గుర్తించి పండుగను మట్టి వినాయకులనే వినియోగించి పూజించాలన్నారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు బిజ్జ శ్రీనివాస్ గౌడ్, కౌకుట్ల అనంతరెడ్డి, రాహుల్ రెడ్డి, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

# పర్యావరణాన్ని పరిరక్షిద్దాం.. మట్టి వినాయక విగ్రహాలను పూజిద్దాం

**- మెదక్ ఎంపీ రఘునందన్ రావు**



**తెలంగాణవీణ/మెదక్:** పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ మట్టి వినాయక విగ్రహాలను ప్రతిష్టించి నిత్య పూజలు నిర్వహించాలని మెదక్ ఎంపీ రఘునందన్ రావు అన్నారు. వినాయక చవితి పండుగను పురస్కరించుకోని మట్టి వినాయకులను శుక్రవారం కలెక్టర్ కార్యాలయం భక్తులకు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఎంపీ రఘునందన్ రావు మాట్లాడుతూ రసాయన విగ్రహాలను చెరువులు, కుంటల్లో వేయడంతో అవి కరిగేందుకు నెలల తరబడి సమయం పట్టడమే కాక నీరంతా కలిషితమవుతుందన్నారు. పర్యావరణం కలుషితం కాకుండా ఉండేందుకు ప్రతి ఒక్కరూ మట్టి వినాయకులనే పూజించాలని పిలుపునిచ్చారు.జిల్లా ప్రజలకు వినాయక చవితి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమం జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్,అదనపు కలెక్టర్ వేంకటేశ్వర్లు, అదికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# మట్టి వినాయకులను పూజించాలి పర్యావరణాన్ని రక్షించాలి ..



**- జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ మెంబర్, చిలుక నగర్ డివిజన్ కార్పొరేటర్ బన్నాల గీత ప్రవీణ్ ముదిరాజ్**

**తెలంగాణ వీణ/ఉప్పల్:** మట్టి వినాయకులను పూజించాలి పర్యావరణాన్ని రక్షించాలి అని స్టాండింగ్ కమిటీ మెంబర్ చిలుక నగర్ డివిజన్ కార్పొరేటర్ బన్నాల గీత ప్రవీణ్ ముదిరాజ్ అన్నారు.శుక్రవారం చిలుక నగర్ డివిజన్ కార్పొరేటర్ కార్యాలయం లో వివిధ కాలనీ ప్రతినిధులకు ఉచిత మట్టి వినాయకులను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూపర్యావరణ పరిరక్షణకు మట్టి గణపతి విగ్రహాలను పూజించడమే శ్రేయస్కరం అని ప్రకృతి వరప్రసాదమైన మట్టితో చేసిన విగ్రహాలనే ఉపయోగించాలి, మట్టి విగ్రహాలను పూజిద్దాం పర్యావరణ సమతుల్యతను కాపాడుదాం అని ఎవరికైనా వినాయకులు కావాలంటే వార్డ్ కార్యాలయం వద్ద కి రావాల్సిందిగా ఆమె తెలిపారు.కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్, సీనియర్ నాయకులు ఎదుల కొండల్ రెడ్డి, కోకొండ జగన్, ముద్దం శ్రీనివాస్, చేర్యాల శ్రీనివాస్ ,బాణాల నారాయణరెడ్డి, రామాంజనేయులు,రవీందర్ గౌడ్,ఎండి హనీఫ్ , బాలకృష్ణ, శ్యామ్ పాల్గొన్నారు.

# వరద బాధితులకు వరద సహాయ నిధి శిబిరాన్ని ఏర్పాటు చేసిన మానవసేవే మాధవసేవ గ్రూప్ సభ్యులు..



**తెలంగాణ వీణ/మల్కాజిగిరి:** ఇటీవల వరదల వల్ల ఖమ్మం జిల్లాలో సర్వం కోల్పోయిన బాధితులకు, ఉడతా భక్తిగా ఏదైనా చేయాలనే ఆలోచనతో, మల్కాజిగిరి కి చెందిన మానవసేవే మాధవసేవ గ్రూప్ సభ్యులు , మల్కాజిగిరి నియోజకవర్గం గౌతమ్ నగర్ డివిజన్ పరిధిలోని దయానందనగర్ లో శుక్రవారం, శనివారం రెండు రోజులు వరద బాధితుల నిమిత్తం సహాయ నిధి శిబిరాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. గ్రూప్ సభ్యులు కుమ్మరి రాజు, మహమ్మద్ రషీద్ సదరు విషయాన్ని మల్కాజ్గిరి నియోజకవర్గం లో ఉన్న అన్ని వాట్సాప్ గ్రూప్ లలో సహాయనిధి విషయాన్ని తెలుపుతూ పోస్టింగ్ లో పెట్టడం జరిగింది. మానవతా దృక్పథంతో శుక్రవారం కొంతమంది సభ్యులు బియ్యం, పిండి తో పాటు, నూనెను, వరద బాధితుల సహాయనిధికి విరాళంగా అందజేశారు. ఈ సందర్భంగా గ్రూప్ అడ్మిన్ కుమ్మరి రాజు మాట్లాడుతూ శుక్రవారం మానవతా దృక్పథంతో సహాయం చేయడానికి ముందుకొచ్చిన వ్యక్తుల కృతజ్ఞతలు తెలిపారు. అదేవిధంగా రేపు శనివారం కూడా శిబిరం చివరి రోజు కాబట్టి , మానవతా దృక్పథంతో మల్కాజ్గిరి లో ఉన్న ప్రజలు వరద బాధితులకు తమ సహాయాన్ని అందివ్వాలని కోరారు. గురువు అడ్మిన్ కుమ్మరి రాజు, మహమ్మద్ రషీద్ , రాజేష్ , సాంబరాజు, భాస్కర్లు పాల్గొన్నారు.

# టీపీసీసీ అధ్యక్షుడిగా మహేష్ కుమార్ గౌడ్ నియమించిన కాంగ్రెస్ పార్టీ అధిష్టానానికి కృతజ్ఞతలు

**- వలిగొండ నరసింహ ఓయూ కాంగ్రెస్ విద్యార్థి నాయకుడు**



**తెలంగాణ వీణ/ఓయూ:** కాంగ్రెస్ సిద్ధాంతలకు కట్టుబడి క్రమశిక్షణ గల కార్యకర్తగా, పార్టీ ఏ బాధ్యత ఇచ్చిన కృత నిశ్చయంతో పని చేస్తూ ఎన్ ఎస్ యు ఐ విద్యార్థి కార్యకర్త స్థాయి నుండి జాతీయ కాంగ్రెస్ పార్టీలో నిబద్ధతతో పని చేస్తూ 2024 తెలంగాణ రాష్ట్ర ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ నూతన అధ్యక్షుడిగా నియామకమైన మహేష్ కుమార్ గౌడ్ కి శుభాకాంక్షలు తెలుపుతూ, కాంగ్రెస్ పార్టీ అధిష్టానానికి, ముఖ్యమంత్రి, బడుగు, బలహీన వర్గాల విద్యార్థుల పక్షాన కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు ఉస్మానియా యూనివర్సిటీ కాంగ్రెస్ విద్యార్థి నాయకుడు వలిగొండ నరసింహ అన్నారు.

# మట్టి వినాయకులను పూజిద్దాం పర్యావరణ పరిరక్షణను కాపాడుదాం: ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి




**తెలంగాణ వీణ/మల్కాజ్గిరి:** పర్యావరణ పరిరక్షణకు మట్టి గణపతులను పూజిద్దామని మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి అన్నారు. వినాయక నవరాత్రులను పురస్కరించుకొని గౌతమ్ నగర్ డివిజన్ పరిధిలోని కార్పొరేటర్ మేకల సునీత రాము యాదవ్ పార్టీ కార్యాలయంలో శుక్రవారం జిహెచ్ఎంసి సహకారంతో డివిజన్ ప్రజలకు కార్పొరేటర్ మేకల సునీత రాము యాదవ్ తో కలిసి మట్టి వినాయకులను ఎమ్మెల్యే పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వినాయక నవరాత్రులను భక్తిశ్రద్ధలతో శాంతియుతంగా జరుపుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు మేకల రాము యాదవ్, వెంకన్న జిహెచ్ఎంసి అధికారులు నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# బాక్స్ డ్రైనేజీ నిర్మాణ పనులు పరిశీలన: ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి



**తెలంగాణ వీణ/మల్కాజ్గిరి:** వర్షంతో ముంపుకు గురైన కాలనీలలో నివాసితులకు సహాయం చేపడతామని మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి అన్నారు శుక్రవారం గౌతంనగర్ డివిజన్ పరిధిలోని ఆర్కే నగర్ రైల్వే ట్రాక్ సమీపంలో 60 లక్షల వ్యయంతో కొనసాగుతున్న బాక్స్ డ్రైనేజీ నిర్మాణ పనులను స్థానిక కార్పొరేటర్ మేకల సునీత రాము యాదవ్ తో కలిసి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి పరిశీలించారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వర్షం పడిన ప్రతిసారి మల్కాజ్గిరి సర్కిల్లోని పలు ప్రాంతాలలో ముంపు నివారణ జరుగుతుందన్నారు. ముంపు నివారణ చర్యలు చేపడుతున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ నాయకులు మేకల రాము యాదవ్, నర్సింగ్ రావు, తదితరులు పాల్గొన్నారు.

# డిప్యూటీ మేయర్ మోతే శ్రీలత శోభన్ రెడ్డి ఆహ్వానించిన ఖైరతాబాద్ గణేష్ ఉత్సవ కమిటీ



**తెలంగాణ వీణ/తార్నాక:** ఖైరతాబాద్ గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ప్రతిష్ఠింపబడి పూజలందుకుంటున్న బడా గణేష్ నవరాత్రి ఉత్సవాలలో పాల్గొనవలసిందిగా గ్రేటర్ హైదరాబాద్ నగర డిప్యూటీ మేయర్ మోతే శ్రీలత శోభన్ రెడ్డి మరియు టిటియుసి రాష్ట్ర అధ్యక్షులు శ్రీ మోతే శోభన్ రెడ్డికి ఈరోజు డిప్యూటీ మేయర్ క్యాంప్ కార్యాలయంలో ఆహ్వాన పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఖైరతాబాద్ గణేష్ ఉత్సవ్ కమిటీ సభ్యులు వీణ మాధురి సింగరి, రాజేంద్రన్,రానా ప్రతాప్ ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

# మట్టి గణపతులనే పూజిద్దాం



**తెలంగాణ వీణ/తార్నాక:** గణేష్ నవరాత్రి ఉత్సవాల్లో మట్టితో తయారు చేసిన గణపతి విగ్రహాలను ప్రతిష్టించి పూజించాలనీ బిజేపి రాష్ట్ర నాయకులు బండ చంద్రారెడ్డి అన్నారు. ఈ మేరకు శుక్రవారం తార్నాకలో ఉచితంగా మట్టి గణపతి విగ్రహాలను పంపిణి చేశారు. ఈ సందర్భంగా చంద్రారెడ్డి మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత అన్నారు. ఈ కార్యక్రమంలో బిజేపి జిల్లా కార్యదర్శి వీరన్న, పోచయ్యయాదవ్, మల్లేష్, తార్నాక డివిజన్ అధ్యక్షులు రాము వర్మ. శివారెడ్డి, కిరణ్ గౌడ్, సంపత్, కేదార్ తదితరులున్నారు.**లయన్స్ క్లబ్ అధ్వర్యంలో....** వినాయక చవితి వేడుకలను పురష్కరించుకుని గురువారం తార్నాకలో లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో మట్టి వినాయక విగ్రహాలను పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో లయన్స్ చంద్రమోహన్, విశ్వనాథ్. వెంకటేష్ గౌడ్, ఉపేందర్ యాదవ్ తదితరులున్నారు.



# సపిల్ గూడ నిమజ్జన ఘాట్ పరిశీలన



**తెలంగాణ వీణ/మల్కాజ్గిరి:** సఫిల్గుడా నిమజ్జన ఘాట్ ను మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు పరిశీలించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే హనుమంతరావు మాట్లాడుతూ నిమజ్జనం చేయుటకు వస్తున్న భక్తులకు సౌకర్యాలు కల్పించాలని సంబంధిత అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ ప్రేమ్ కుమార్, బి బ్లాకు అధ్యక్షుడు వెంకటేష్ యాదవ్, జి ఎన్ వి సతీష్ కుమార్, పిట్టల శ్రీనివాస్, గుండా నిరంజన్,బీ కే శ్రీనివాస్ ధర్మేష్ యాదవ్, జీడి సంపత్ గౌడ్,వినోద్ యాదవ్, వైనల ప్రవీణ్,సయ్యద్ మబ్బు,ఫరీద్, మహేందర్ గౌడ్ నరేందర్ గౌడ్ రాందాస్ సంతోష్ కావలి శ్రీనివాస్ సానాది శంకర్ బాలరాజు యాదవ్ అగమయ్య, బాబు, సత్యనారాయణ, భాను ప్రకాష్ యాదవ్ సంపత్ యాదవ్, కన్నా ధరణి కుమార్ మీనా కుమారి, తదితరులు పాల్గొన్నారు

# స్కూల్ విద్యార్థులకు మట్టి గణపతి పంపిణీ: మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు

**తెలంగాణ వీణ/మల్కాజ్గిరి:** మల్కాజ్గిరి డివిజన్ పరిధిలోని ఓల్డ్ నేరేడ్మెట్ లో మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు మట్టి గణపతి లను స్కూల్ విద్యార్థులకు పంపిణీ చేశారు . ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే మాట్లాడుతూ పర్యావరణాన్ని పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరు మట్టి గణపతి పూజించాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ ప్రేమ్ కుమార్, బి బ్లాకు అధ్యక్షుడు వెంకటేష్ యాదవ్, జి ఎన్ వి సతీష్ కుమార్, పిట్టల శ్రీనివాస్ ధర్మేష్ యాదవ్, జీడి సంపత్ గౌడ్,వినోద్ యాదవ్, వైనల ప్రవీణ్,సయ్యద్ మబ్బు,ఫరీద్, మహేందర్ గౌడ్ నరేందర్ గౌడ్ రాందాస్ సంతోష్ కావలి శ్రీనివాస్ సానాది శంకర్ బాలరాజు యాదవ్ అగమయ్య, బాబు, సత్యనారాయణ, భాను ప్రకాష్ యాదవ్ సంపత్ యాదవ్, కన్నా ధరణి కుమార్ మీనా కుమారి, తదితరులు పాల్గొన్నారు



# నారాయణ పాఠశాలలో వినాయక చవితి వేడుకలు..



**తెలంగాణ వీణ/నాచారం:** నారాయణ పాఠశాలలో వినాయక చవితి పండుగను పురస్కరించుకొని వినాయకచవితి వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా ' జి.యం శ్రీ గోపాల్ రెడ్డి, ఎ.జి.యం శ్రీబాల పరమేశ్వరరావు , హైస్కూల్ ఆకాడమిక్ డీన్ శివరంజని, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, కోఆర్డినేటర్స్ విచ్చేసి జ్యోతి ప్రజ్వలన చేసి వేడుకను ప్రారంభించారు. విద్యార్థులనుఉద్దేశించి ముఖ్య అతిధులు మాట్లాడుతూ..బాల్య దశ నుండే మన సంస్కృతి, సాంప్రదాయాల గురించి తెలుసుకొని వాటిని కాపాడుకోవాలని సందేశాన్నిచ్చారు. ఈవేడుకలో భాగంగా విద్యార్థులు శివుడు, పార్వతి, వినాయకుడు, కుమారస్వామి వేషధారణ ధరించి అందరినీ ఆకట్టుకున్నారు. వివిధ నృత్య ప్రదర్శనలు చేసి అందిరిని అలరించారు. ఉపాధ్యాయులు పాల్గొన్నారు.




## వినాయక చవితి శుభాకాంక్షలు తెలిపిన రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య



**తెలంగాణ వీణ/యాదగిరిగుట్ట:** వినాయక చవితి సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య యావత్ తెలంగాణ ప్రజలకు,ఆలేరు నియోజకవర్గ ప్రజలకు వినాయక చవితి శుభాకాంక్షలు తెలిపారు.రాష్ట్రం లో కురుస్తున్న వర్షాల కారణంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్న వరద బాధితులు త్వరిత గతిన కోలుకోవాలని, రాష్ట్ర ప్రజలకు అన్ని విఘ్నాలు తొలిగి పోయి పాడి పంటలు సమృద్ధిగా పండాలని,సుఖ సంతోషాలతో వర్ధిల్లాలని ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య గణనాధున్ని వేడుకున్నారు.ఆలేరు నియోజకవర్గ ప్రజలందరూ వినాయక నవరాత్రులను రాజకీయాలు, కులాలకు,మతాలకు అతీతంగా ప్రశాంత వాతావరణంలో ఘనంగా జరుపుకోవాలన్నారు.

## ఉయ్యాల ఉయ్యాల ఊంజల్ సేవ



**తెలంగాణ వీణ/యాదగిరిగుట్ట:** శ్రీ లక్ష్మీ నరసింహస్వామి దేవాలయ సన్నిధిలో శుక్రవారం సందర్భంగా శ్రీ ఆండాళ్ అమ్మవారిని అద్దాలమేడలో ఉంజల్ సేవ నిర్వహించారు.



యాదగిరిగుట్ట మున్సిపల్ పరిది గుండ్లపల్లి వైకుంఠధామం ప్రాంగణంలో నీటి బోరు వేయించిన మున్సిపల్ అధికారులు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్మెన్ సుధా హెమెందర్,కాంగ్రెస్ నాయకులు, గ్రామ పెద్దలు,గ్రామస్తులు, పాల్గొన్నారు.

– తెలంగాణ వీణ/యాదగిరిగుట్ట:



# పంట నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి

**- టీఆర్ఎస్ పార్టీ నాయకులు దాచారం కనకయ్య**



**తెలంగాణ వీణ/సిద్దిపేట జిల్లా :** జగదేవపూర్ వారం రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలు, వరదల వల్ల పంటలు నీట మునిగి రైతులు తీవ్రంగా నష్టపోయారని రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని టి ఆర్ ఎస్ పార్టీ మండల సీనియర్ నాయకులు దాచారం కనకయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం జగదేవపూర్ మండల కేంద్రం లోని గొల్లపల్లి చివరు రోడ్డు పక్కన ఉన్న పత్తి పంట కేశిరెడ్డి ప్రవీణ్ రెడ్డి ఫంక్షనల్ ముద్దు వరదల వల్ల నీట మునిగిన వరి పంటలను, అలాగే పత్తిచేను, అల్లి రాజ్ పేట కాల్వ వద్ద నీట మునిగిన వరి పంటలను, మునిగడప గ్రామంలో నీట మునిగిన వరి, పత్తి పంటలను ఆయన పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఇటీవల కురిసిన వర్షాలకు పత్తి పంటలు దెబ్బతిని వాడు ముఖం పట్టి ఆకులు నేలవైపు ఆలుతుండాయని రైతులు కౌలు కు తీసుకునిలక్షల్లో పెట్టుబడులు పెట్టి కాయలు కాసే సమయంలో పంటల వాడిపోవడం ఆందోళన కలిగిస్తుందని పేర్కొన్నారు. పత్తి పంటలు పూర్తిగా ఎవరు దెబ్బతిన్నాయని సూచించారు.పత్తి పంట పూత రాలి ఎర్ర బరుతుంది దీంతో మొక్క కుళ్ళిపోతోందని రైతులు వాపోతున్నారని తెలిపారు.అతివృష్టి వచ్చినా, అనావృష్టి వచ్చినా నష్టపోయేది రైతన్నలేనని వాపోయారు. పంట నష్టపరిహారాన్ని రెవెన్యూ అధికారులు, వ్యవసాయ అధికారులు పరిశీలించి ప్రభుత్వానికి నివేదికలు అందించాలని కోరారు. వరి రైతుకు ఎకరానికి రూ.30 వేలు, పత్తి రైతుకు ఎకరానికి రూ.20 వేలు నష్టపరిహారం చెల్లించి రైతాంగాన్ని ఆదుకోవాలని డిమాండ్ చేశారు.టిఆర్ఎస్ నాయకులు రైతులు మండల టి ఆర్ ఎస్ పార్టీ విద్యార్థి భాగం అధ్యక్షులు బాలకృష్ణ, పలుగు గడ్డ గ్రామ టి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు ఆంజనేయులు. రాములు, ఇస్మాయిల్.రాజు తదితరులు అన్నారు.

# అరుదైన చిన్న పది పైసలతో అద్భుత గణనాథుణ్ణి రూపొందించి భక్తిని చాటుకున్న రామకోటి రామరాజు

**తెలంగాణ వీణ/సిద్దిపేట జిల్లా:** వినాయక చవితి సందర్భంగా ఆనాటి చిన్న పది పైసలు కంటికి కనిపించని 1988సంవత్సరం నాటి అరుదైన నాణాలను ఉపయోగించి అత్య అద్భుతంగా గణపతి రూపాన్ని రూపొందించి రామకోటి కార్యాలయంలో ఆవిష్కరించి ప్రత్యేక పూజలు చేశారు సిద్దిపేట జిల్లా గజ్వేల్ పట్టణానికి చెందిన శ్రీరామకోటి భక్త సమాజం వ్యవస్థాపక, అధ్యకులు, భక్తిరత్న, కళారత్న, సేవారత్న అవార్డు గ్రహీత రామకోటి రామరాజు.ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆ భవంతుడు నాకు కల్పించిన ఈ కళతో గత 30 సంవత్సరాల నుండి ఎన్నో రకాల చిత్రాలు చిత్రించానన్నాడు. ఈ నాణాలు ఇప్పుడు మనకు దొరకవన్నారు. తొలి పూజలు అందుకునే గణనాతుడు 9రోజుల పాటు పూజిస్తారన్నారు.భక్తులు చూసి ఆనందపరవశమయ్యారు. ఇలాంటివి ఎప్పుడో చిన్నప్పుడు చూసాము ఇప్పుడు రామకోటి రామరాజు చిత్రించిన చిత్రం రూపకంగా గణనాథుణ్ణి చూడడం మా అదృష్టమని కొనియాడారు. భక్తులు అద్దాల మందిరానికి వచ్చి తిలకించి తరించారు.





# కడవేర్గు ప్రభుత్వ పాఠశాల సర్వే నిర్వహించిన ఎస్ఎఫ్ఐ బృందం



**తెలంగాణ వీణ/సిద్దిపేట జిల్లా:** సిద్దిపేట జిల్లా చేర్యాల భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ చేర్యాల డివిజన్ కమిటీ ఆధ్వర్యంల కడవేర్గు లో ఉన్న ప్రభుత్వ పాఠశాల సర్వే నిర్వహించడం జరిగింది దానంతరం ఎస్ఎఫ్ఐ చేర్యాల డివిజన్ తాడూరి భరత్ కుమార్ కార్యదర్శి మాట్లాడుతూ రామ్ సాగర్ నుంచి కడివేరు పోతున్న విద్యార్థులకు బస్ సౌకర్యం లేక ఇబ్బందులు పడుతున్నారని పూర్తిస్థాయి ప్రిన్సిపల్ ని భర్తీ చేయాలని అత్యాయ ఖాళీగా ఉన్న స్కావెంజర్స్ పోస్టులను భర్తీ చేయాలని వారు తెలియజేశార చేర్యాల డివిజన్ వ్యాప్తంగా ఉన్న ప్రభుత్వ పాఠశాలలో అనేకమైనటువంటి మౌలిక వసతులు ఉన్నాయని అవి సమస్యలను పరిష్కరించడంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలం చెందుతుందని ఆరు తెలియజేశారు ఇప్పటికైనా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థులకు మౌలిక వసతులు కల్పించి బస్సు సౌకర్యం కల్పించి విద్యార్థులకు మేలు చేయాలని వారు తెలియజేశారు లేని పక్షంలో ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో అనేకమైనటువంటి ఉద్యమాలు నిర్వహిస్తామని ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ బండి అరవింద్ అత్తిని హారిక తాడూరి భాను తదితరులు పాల్గొన్నారు.



యాదాద్రి కొండపై సాంస్కృతిక కార్యక్రమాలు శ్రీమతి దేవులపల్లి నాగశ్రీదేవి బృందం (హైదరాబాద్) వారిచే భక్తి సంగీత కార్యక్రమం నిర్వహించారు.శ్రీ లక్ష్మీ నరసింహస్వామి వారి నామస్మరణ చేస్తూ భక్తి పాటలు పాడారు.

– తెలంగాణ వీణ/యాదగిరిగుట్ట:

## లయన్స్ క్లబ్ అధ్వర్యంలో...

**తెలంగాణ వీణ/తార్నాక:** వినాయక చవితి వేడుకలను పురస్కరించుకుని గురువారం సికింద్రాబాద్ ప్యారడైజ్ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో తార్నాకలో మట్టి వినాయక విగ్రహాలను పంపిణి చేశారు. ప్రసిడెంట్ గణేష్ పద్మశాలి, సెక్రటరీ లయన్స్ చంద్రమోహన్, విశ్వ నాథ్, వెంకటేష్ గౌడ్, ఉపేందర్ యాదవ్,వేణు తదితరులున్నారు.




# యాదగిరిగుట్ట అంగన్వాడి కేంద్రంలో పోషక ఆహారంపై అవగాహన సదస్సు..

**తెలంగాణ వీణ/యాదగిరిగుట్ట:**యాదగిరిగుట్ట అంగడి బజార్ అంగన్వాడి కేంద్రంలో పోషక ఆహారం తీసుకోవాలి కార్యక్రమం నిర్వహించారు.సుపర్వేజర్ జంగమ్మ,టీచర్ రమాదేవి వివరిస్తూ.. గర్భిణీ స్త్రీలకు,బాలింతలు, చిన్నారుల తల్లులకు సమతుల్య ఆహారం తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పొదుపు సంఘ బంధం కార్యదర్శి మాధవి ని శాలువాతో ఘనంగా సన్మానించారు.అంగన్వాడి ఆయమ్మ పాపమ్మ,స్త్రీలు, చిన్నారుల తల్లులు పాల్గొన్నారు.





6 9 TV తెలుగు
తెలంగాణ వీణ
For Advertisements
8328209811
Flat No 204,
Mythri Appartments,
Opp BSNL Office, ECIL

# జూడోలో భారత్‌కు తొలి పతకం



పారిస్ పారాలింపిక్స్ 2024లో భారత అథ్లెట్లు నిరంతరం మెరుగైన ప్రదర్శన చేస్తున్నారు. ప్రతిరోజూ ఏదో ఒక ఈవెంట్‌లో భారత్ పతకాలు సాధిస్తూనే ఉంది. పారిస్ పారాలింపిక్స్‌లో గురువారం జూడోలో భారత్ చరిత్ర సృష్టించింది. పురుషుల 50 కేజీల విభాగంలో కపిల్ పర్మార్ భారత్‌కు కాంస్య పతకాన్ని అందించాడు. ఒలింపిక్స్ చరిత్రలో ఇప్పటివరకు జూడోలో భారత్‌కు ఇదే తొలి పతకం. ఒలింపిక్స్, పారాలింపిక్స్‌ల కలయికలో జూడోలో భారత్ పతకం సాధించడం ఇదే తొలిసారి. ఈ కారణంగా ఈ పతకం చాలా ప్రత్యేకంగా ఉంది. కపిల్ పర్మార్ గురించి మాట్లాడితే, అతను 2022 ఆసియా క్రీడలలో ఈ విభాగంలో రజత పతకాన్ని గెలుచుకున్నాడు. అయితే, గురువారం ఆడిన రెండు మ్యాచ్‌ల్లోనూ ఎల్లో కార్డులు అందుకున్నాడు. జూడోలో, నిబంధనలను ఉల్లంఘించినందుకు పసుపు కార్డు ఇవ్వనున్నారు. అయినప్పటికీ, అతను అద్భుత ప్రదర్శన చేసి జూడోలో భారతదేశానికి మొదటి పతకాన్ని అందించాడు. ఇక పతకాల సంఖ్య గురించి మాట్లాడితే పారిస్ పారాలింపిక్స్‌లో భారత్ ఇప్పటి వరకు మొత్తం 25 పతకాలు సాధించింది. భారత్ ఇప్పటి వరకు 5 స్వర్ణాలు, 9 రజతాలు, 11 కాంస్య పతకాలు సాధించింది. ప్రస్తుతం భారత్ పతకాల పట్టికలో 15వ స్థానంలో ఉంది. అయితే, ఈ పతకాల సంఖ్య చాలా వేగంగా మారుతూ ఉంది. జట్ల స్థానాలు కూడా పైకి, కిందికి మారుతున్నాయి. ఇటువంటి పరిస్థితిలో, భవిష్యత్తులో భారతదేశ పరిస్థితి కూడా మారవచ్చు. పారా అథ్లెటిక్స్‌లో భారత్‌కు ఇప్పటివరకు అత్యధిక పతకాలు వచ్చాయి. అథ్లెటిక్స్‌లో భారత్ మొత్తం 13 పతకాలు సాధించింది. ఆ తర్వాత, పారా బ్యాడ్మింటన్ రెండవ స్థానంలో ఉంది. ఇందులో భారతదేశం 5 పతకాలు సాధించింది. షూటింగ్ పారా స్పోర్ట్స్‌లో 4 పతకాలు, పారా ఆర్చరీలో రెండు పతకాలు సాధించారు. ఇప్పుడు పారా జూడోలో పతకం సాధించాను. పారాలింపిక్స్‌లోనూ చైనా ఆధిపత్యం కొనసాగుతోంది. చైనా ఇప్పటి వరకు 68 స్వర్ణాలు, 54 రజతాలు, 35 కాంస్య పతకాలు సాధించింది. మొత్తం 157 పతకాలతో చైనా మొదటి స్థానంలో ఉంది. గ్రేట్ బ్రిటన్ 79 పతకాలతో రెండో స్థానంలో, అమెరికా 71 పతకాలతో మూడో స్థానంలో ఉన్నాయి.



# రైల్వేస్‌లో వినేశ్ ఫోగట్ ఉద్యోగానికి రాజీనామా

భారత స్టార్ రెజ్లర్ వినేశ్ ఫోగట్ కీలక ప్రకటన చేశారు. రైల్వేస్‌లో తన ఉద్యోగానికి రాజీనామా చేసినట్లు శుక్రవారం ఎక్స్ వేదికగా తెలిపారు. రైల్వేకు సేవ చేయడం తన జీవితంలో ఓ మధుర జ్ఞాపకం అని, తాను మంచి సమయం గడిపానని చెప్పారు. దేశ సేవ కోసం తనకు ఇచ్చిన ఈ అవకాశంకు రైల్వేకు ఎప్పుడూ రుణపడి ఉంటానని పేర్కొన్నారు. రైల్వే ఉన్నతాధికారులకు వినేశ్ తన రాజీనామా లేఖను సమర్పించారు. భారత స్టార్ రెజర్లు వినేశ్ ఫోగట్, బజరంగ్ పునియాలు కాంగ్రెస్ పార్టీలోకి చేరుతున్నారంటూ కొన్ని రోజులుగా ప్రచారం జరుగుతున్న విషయం తెలిసిందే. త్వరలో జరిగే హర్యానా అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ తరఫున పోటీ చేస్తున్నారని వార్తలు వస్తున్నాయి. బుధవారం కాంగ్రెస్ అగ్రనేత ఎంపీ రాహుల్ గాంధీతో వినేశ్, పునియాలు భేటీ అయ్యారు. ఇక నేడు వినేశ్ రైల్వేస్‌లో తన ఉద్యోగానికి రాజీనామా చేయడంతో కాంగ్రెస్‌లో చేరడం ఖాయం అని స్పష్టమైంది. వినేశ్ ఫోగట్, బజరంగ్ పునియాలు కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నట్లు జాతీయ మీడియా లో వార్తలు వస్తున్నాయి. మధ్యాహ్నం 2:30 గంటలకు రాహుల్ గాంధీ సమక్షంలో వీరిద్దరూ కాంగ్రెస్‌లో చేరుతున్నట్లు తెలుస్తోంది. ప్రస్తుతం వీరు ఢిల్లీలో ఉన్నారట. కాంగ్రెస్ చీఫ్ మల్లికార్జున్ ఖర్గేను ఆయన నివాసంలో కలిశారని సమాచారం. హరియాణా అసెంబ్లీ ఎన్నికల కోసం అభ్యర్థుల జాబితాను సీఈసీ ఇప్పటికే ఖరారు చేసింది. ఆ లిస్టులో ఇద్దరు రెజర్ల పేర్లు కూడా ఉన్నాయట.

# డేంజర్ జోన్‌లో పాకిస్తాన్ క్రికెట్..



పాకిస్తాన్ క్రికెట్ పేలవ ప్రదర్శన కొనసాగుతుంది. పాకిస్తాన్ ప్రస్తుతం ఆడుతున్న తాజా మ్యాచ్‌ల్లో చేసిన ప్రదర్శనపై ఇప్పుడు ప్రపంచ క్రికెటర్లు చర్చించుకుంటున్నారు. దారుణ స్థితికి పాకిస్తాన్ క్రికెట్ టీం చేరుకుంది. సొంత గడ్డపై బంగ్లాదేశ్‌తో జరిగిన టెస్ట్ సిరీస్‌లో అతి దారుణంగా రెండు టెస్టుల్లోనూ ఓడిపోయింది. సొంతగడపై ఘోరమైన ప్రదర్శన చేస్తున్న పాకిస్తాన్ క్రికెట్ టీంను ఆ దేశ మాజీ క్రికెటర్లు సైతం దూషిస్తున్నారు. 59 సంవత్సరాల తర్వాత పాకిస్తాన్ క్రికెట్ టీం ఈ స్థాయిలో ఘోర పరాభవాన్ని ఎదురుచూసింది. సాధారణంగా పాకిస్తాన్ సొంత గడ్డపై ఆ జట్టుకు మంచి ట్రాక్ రికార్డు ఉంది. అయితే, అనూహ్యంగా బంగ్లాదేశ్‌తో జరిగిన రెండు టెస్ట్ మ్యాచ్‌లోనూ పాకిస్తాన్ దారుణంగా ఓడిపోయింది. తొలి మ్యాచ్‌లో పాకిస్తాన్ 6 వికెట్ల తేడాతో బంగ్లాదేశ్ గెలవగా.. మరో మ్యాచ్‌లో ఏకంగా పది వికెట్ల తేడాతో బంగ్లాదేశ్ గెలుపొందింది. అయితే, ఈ పరిస్థితులు ఎదురయ్యేందుకు కొన్ని కారణాలను మాజీ క్రికెటర్లు చూపిస్తున్నారు. పాకిస్తాన్ క్రికెట్లో అద్భుతమైన స్పిన్నర్లు ఉన్నప్పటికీ వారిని వినియోగించుకోవడంలో టీం కెప్టెన్ విఫలమవుతున్నారు. మొన్నటి వరకు పాకిస్తాన్ క్రికెట్ టీంకు బాబర్ అజాం కెప్టెన్‌గా ఉన్నప్పటికీ స్పిన్నర్లను సరిగ్గా వినియోగించుకోలేకపోయాడు. బాబర్ కెప్టెన్‌గా ఉన్న సమయంలో జట్టులో స్పిన్నర్‌లో ఉన్నప్పటికీ వారిని తుది టీమ్‌లో ఆడించేవాడు కాదు. ఇప్పుడు పాకిస్తాన్ మాజీ క్రికెటర్ కమ్రాన్ అక్మల్ సైతం ఇదే వాదన తెస్తున్నాడు. పాకిస్తాన్ క్రికెట్లో అత్యుత్తమ స్పిన్నర్లను ఉపయోగించినప్పుడే ఆ జట్టు ప్రదర్శన అద్భుతంగా ఉంటుందంటూ ఆయన తెలిపాడు.అయితే, కొద్ది నెలలుగా పాకిస్తాన్ క్రికెట్ జట్టు ప్రదర్శన ఆశించిన స్థాయిలో లేదు. టీ20 వరల్డ్ కప్‌లోను స్పిన్నర్లను సరిగా ఉపయోగించుకోలేదని అంటున్నారు. ఇక సొంత గడ్డపై జరుగుతున్న టెస్ట్ మ్యాచ్‌లో బంగ్లాదేశ్‌తో రెండు మ్యాచ్‌లో వరుసగా పాకిస్తాన్ ఓడిపోవడంతో ఆ దేశ అభిమానులతో పాటు క్రికెట్ లోకం సైతం ఆశ్చర్యానికి గురైంది. అత్యుత్తమ పేసర్లు కలిగి ఉన్న పాకిస్తాన్ క్రికెట్ జట్టు స్పిన్నర్లపై ఫోకస్ చేయకపోవడం ఘోరమైన తప్పిదమని పలువురు మాజీ క్రికెటర్లు అభిప్రాయపడుతున్నారు.

# టీమిండియాలో నాణ్యమైన స్పిన్నర్ లేడు: సెహ్వాగ్



ప్రస్తుతం భారత్‌లో ఒక్క నాణ్యమైన స్పిన్నర్ లేడని మాజీ డాషింగ్ ఓపెనర్ వీరేంద్ర సెహ్వాగ్ అన్నాడు. భారత్ నుంచి అత్యుత్తమ స్పిన్నర్లు రాకపోవడానికి కారణం ఎక్కువగా పరిమిత ఓవర్ల క్రికెట్ ఆడటమే అని పేర్కొన్నాడు. ప్రస్తుత స్పిన్నర్లు బంతిని సరిగ్గా ఫ్లై చేసి వికెట్లను తీయలేకపోతున్నారని వీరూ చెప్పుకొచ్చాడు. భారత బ్యాటర్లు సరిగ్గా స్పిన్‌ను ఎదుర్కోలేకపోవడంపై సెహ్వాగ్ ఈ వ్యాఖ్యలు చేశాడు. ఇటీవల శ్రీలంకతో జరిగిన వన్డే సిరీస్‌లో భారత బ్యాటర్లు అందరూ స్పిన్‌కు దాసోహమమైన విషయం తెలిసిందే. వీరేంద్ర సెహ్వాగ్ ఓ జాతీయ మీడియాతో మాట్లాడుతూ%ా% 'భారతదేశం నుంచి అత్యుత్తమ స్పిన్నర్లు రాకపోవడానికి ప్రధాన కారణం వైట్ బాల్ క్రికెట్ ఎక్కువగా ఆడటమే. టీ20ల్లో 24 బంతులను మాత్రమే వేస్తారు. దీంతో బంతిని ఫ్లైట్ చేసే అవకాశం ఉండదు. కాబట్టి బ్యాటర్లను ఔట్ చేసే నైపుణ్యంను సాధించలేరు. ఇక భారత క్రికెటర్లూ అతి తక్కువగానే దేశవాళీలో ఆడుతున్నారు. అంతర్జాతీయ క్రికెట్‌లో కంటే డొమిస్టిక్‌లోనే ఎక్కువ స్పిన్‌ను ఆడే అవకాశం దొరుకుతుంది. స్పిన్‌ను సమర్థవంతంగా ఎదుర్కోవాలంటే దేశవాళీ క్రికెట్ బెస్ట్' అని అన్నాడు. 'మా కాలంలో ద్రవిడ్, సచిన్, గంగూలీ, లక్ష్మణ్, యువరాజ్.. మేమంతా దేశవాళీ క్రికెట్ కూడా ఆడేవాళ్లం. వన్డే లేదా నాలుగు రోజుల క్రికెట్ అయినా ఆడాం. మాకు చాలా మంది స్పిన్నర్లు ఉన్నారు. స్పిన్‌ను ఎదుర్కొనేందుకు దేశవాళీ క్రికెట్ బాగా ఉపయోగపడేది. ప్రస్తుతం ఆటగాళ్లకు వేర్వేరు లీగ్‌లు ఉన్నాయి. బిజీ షెడ్యూల్‌తో దేశవాళీ క్రికెట్ ఆడే అవకాశం ఉండటం లేదు. ప్రస్తుత టీమ్‌లో నాణ్యమైన స్పిన్ బౌలర్లు లేరనేది నా అభిప్రాయం. బంతిని ఫ్లై చేసి వికెట్లను తీయలేకపోతున్నారు' అని వీరూ తెలిపాడు.





GS9TV తెలుగు
తెలంగాణ వీణ
నిజం నిగ్గు తేలుద్దాం..
తెలుగు దినపత్రిక

**విలేకరులు కావలెను**

అతి కొద్ది కాలంలోనే ప్రజలకు ప్రజాప్రతినిధులకూ వారధి గా ప్రదర్శింపబడుతున్న
GS9TV కేబుల్ ఛానల్, తెలంగాణ వీణ తెలుగు దినపత్రికకు
అన్నీ జిల్లాల నుండి విలేకరులు కావలెను.
ఆసక్తి గలవారు సంప్రదించండి.
సంప్రదించాల్సిన ఫోన్ నెంబర్లు
8328209811
9703024024




## తొలిరోజే రూ.126 కోట్లు.. సంచలనం సృష్టించిన విజయ్ 'గోట్' సినిమా..!


తమిళంలో సూపర్ స్టార్ రజనీకాంత్ తర్వాత ఆ రేంజ్ ఉన్న హీరో అంటే దళపతి విజయ్ అని చెప్పకతప్పదు. తలైవర్ తర్వా త మాస్ ఫాలోయింగ్‌తో పాటు ఆ రేంజ్‌లో అభిమానులు ఉన్నది అతడికే. అయితే విజయ్ సినిమా వస్తుందంటే చాలు ఆయన కోట్లాది మంది అభిమానులకు పెద్ద పండగే. ఇక తమిళనాడులో అయితే చెప్పక్కర్లేదు. విజయ్ పోస్టర్‌లతో థియేటర్‌లను మొత్తం నింపేస్తారు. తాజాగా ఆయన నటించిన గోట్ చిత్రం విడుదలై మొదటిరోజే రికార్డు కలెక్షన్స్‌ను రాబట్టింది.




## ముంబై సిద్ధివినాయక ఆలయంలో దీపికా పదుకొనే, రణ్‌వీర్ పూజలు..



బాలీవుడ్ బ్యూటీ దీపికా పదుకొనే మరికొన్ని రోజుల్లో పండంటి బిడ్డకు జన్మనివ్వబోతున్న విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో వినాయక చవితి సందర్భంగా తన భర్త రణ్‌వీర్ సింగ్‌తో కలిసి శుక్రవారం ముంబయిలోని ప్రఖ్యాత సిద్ధివినాయక ఆలయాన్ని సందర్శించింది. అనంతరం దీపికా, రణ్‌వీర్ ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం స్వామివారి తీర్థప్రసాదాలను స్వీకరించారు. ఈ సందర్భంగా రణ్‌వీర్‌తో పాటు దీపికాను ఆలయ పూజారులు శాలువాతో సత్కరించారు. ఇందుకు సంబంధించిన ఫొటోలు ప్రస్తుతం వైరల్ అవుతున్నాయి.













Published and Printed by Vulloju Srinivas On Behlf of Sri Veena Publications Printed at Telalangana Veena Flat NO: 204 Mythri Apartments, Opp Bsnl Office Ecil,Kapra,Med
Responsibble for Selection of News Under The PRB ACT, Phone Number: 040 35668720, RNI Reg N0: TELTEL/12280 Reproduction in Whole or in Part Without Written